

## నిధులు కాగితాల్లో... పనులు పెండింగ్‌లో..!

- ఎల్ఆర్ఎస్ నిధుల వినియోగానికి అనుమతి ఉన్నా ముందుకు సాగని అభివృద్ధి పనులు
- సాధారణ నిధుల పరిస్థితీ అంతే...
- ఇదీ.. ఖమ్మం కార్పొరేషన్‌లో పరిస్థితి

14

'భగీరథ'తో తాగునీటి

## కష్టాలకు చెక్


- ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి
- పాలేరు సెగ్మెంట్ సందర్శన

16




# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ఖమ్మం

16

గురువారం 4 జనవరి 2018


బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31 । కనిష్ఠం 15



## కలప పట్టు

# కాసులు కొట్టు

- కలప స్మగ్లర్లకు దారిస్తున్న కొందరు అటవీ సిబ్బంది
- లారీలు పట్టుబడితే ఉన్నతాధికారుల పేరుతో హడావుడి
- సీజ్ చేస్తామంటూ బెదిరింపులు..
- పట్టపగలే 'సెటిల్' చేసుకొని వదిలేస్తున్న వైనం
- ఇటీవల ఖమ్మం 'బైపాస్'లో ఘటన ఆలస్యంగా వెలుగులోకి..

ఆంధ్రజ్యోతి నిఘా

సంపాదనే ధ్యేయంగా అక్రమార్కులు అడవులపై పడి వృక్ష సంపదను తెగనరికేస్తుంటే.. కాసుల కక్కుర్తిలో కలప అక్రమ రవాణాకు కొందరు అటవీ అధికారులు, సిబ్బంది సహకరిస్తున్నారు. రాత్రి పగలు తేడాలేకుండా సాగుతున్న ఈ దందాని అడ్డుకోవాల్సిన సదరు శాఖ సిబ్బంది.. 'పెద్దసార్ల' పేరుచెప్పి వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఏదైనా లారీ కలప అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే 'హడావుడి' డ్రామా నడిపి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఖమ్మం బైపాస్ రోడ్డులో జరిగిన ఓ ఘటన ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. 14

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం



పట్టాకప్పి పట్టపగలే కలపను తరలిస్తున్న లారీ



- రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

## సెమీస్‌కు ఖమ్మం మహిళా జట్టు

16

## కంది రంది

# తీరేనా..?

- గతేడాది నష్టాలు మిగుల్చుకున్న కందిరైతులు
- ఈ ఏడు ఇంకా చేతికి రాని పంట..
- నెలాఖరుతో ముగుస్తున్న కొనుగోలు కేంద్రం
- ఫిబ్రవరి తరువాతే పంట చేతికొచ్చే అవకాశం
- దళారుల బారిన పడకుండా చూడాలని వేడుకోలు

ప్రత్యామ్నాయ సాగువైపు మళ్లాలని పాలకులు ప్రచారం చేయడమే తప్ప.. ఆ వైపు అడుగులేసిన రైతులకు అండగా నిలవడంలో మాత్రం వెనకడుగేస్తున్నారు. గతేడాది పత్తికి ప్రత్యామ్నాయంగా కంది సాగుచేయమన్నారు. ఉత్పత్తి కొనుగోలుకు మాత్రం ముందస్తు ప్రణాళిక లేకుండా వ్యవహరించారు. దాంతో కందిరైతుకు నష్టాల రందే మిగిలింది. ఈ నేపథ్యంలో ఈ సారైనా ప్రభుత్వం తమకు 'మద్దతు'గా నిలవాలని రైతులు కోరుతున్నారు.

- ఖమ్మంస్పోర్ట్స్

14



ఖమ్మం మార్కెట్‌కు వచ్చిన కందులు

# రైతులకు సేవ చేయాలనే తపనతో..

బాలాజీ, వ్యవసాయ అధికారి, ఏన్కూరు



● ఏన్కూరు

పచ్చని పొలాలను చూసి సిరుల మాగాణాలంటారాయణ. రైతులను కనిపించే దైవాలుగా భావించడానికి ఏమాత్రం సంశయించరు. దేశానికి తిండి పెట్టే అన్నదాతలకు ఏదైనా చేయాలని చిన్ననాటి నుంచి తపించిపోయేవారు ప్రస్తుత ఏన్కూరు వ్యవసాయాధికారి బాలాజీ. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా

### వ్యవసాయ కుటుంబం

మాది వైరా మండలం విప్పలమడక గ్రామం. నాన్న ప్రకాశరావు, అమ్మ మంగమ్మ. మాది వ్యవసాయ కుటుంబం. నాకు తమ్ముడు రవికుమార్, చెల్లి సునీత ఉన్నారు. తమ్ముడు సెక్రటేరియట్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. సోదరి టీచర్‌గా పని చేస్తున్నారు.

### సాగులో సాంకేతిక అవసరం..

ఏడోతరగతి వరకు స్వగ్రామమైన విప్పలమడకలో చదివాను. ఎనిమిది నుంచి పదోతరగతి వరకు వైరాలోని మధు స్కూల్‌లో చదివా. ఇంటర్ సూర్యాపేటలోని స్కాలర్స్ కళాశాలలో చదువుకున్నాను. అగ్రికల్చర్ బీఎస్సీ అశ్వారావుపేటలో చదివాను. అక్కడే సాగులో సాంకేతికతను విరివిగా వినియోగిస్తే మంచి ఫలితాలు సాధించొచ్చని తెలుసుకున్నా.

### కాలేజీ రోజులు బంగారం

కాలేజీ రోజుల్లో ఎంతో జాలీగా ఉండేవాళ్లం. ఫ్రెండ్స్‌తో కలిసి పర్యాటక ప్రాంతాలకు వెళ్లేవాళ్లం. ఎంతో సరదాగా గడిచిపోయింది విద్యార్థి జీవితం. ఆ రోజులు ఎంతో మధురం. చదువుల్లో ఎంతో పోటీ ఉండేది. ఇద్దరిద్దరం కలిసి చర్చించుకునేవాళ్లం. తెలియని అంశాలను తెలుసుకోవడానికి ఏమాత్రం మొహమాటపడకపోయేవాడిని.

### ఉద్యోగ నేపథ్యం

మొదట బ్రేయర్ కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పనిచేశా. 2000-2003వరకు మధిరలో మల్టీపర్పస్ ఎక్స్‌టేషన్ ఆఫీసర్‌గా పనిచేశాను. సెమీల్యాబ్ కంపెనీలో రెండేళ్లపాటు సేల్స్ మేనేజర్‌గా పనిచేశాను. మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో ఒక సంవత్సరం ఏవోగా పనిచేశాను. మైలవరంలోని ఎస్‌బీఐ బ్యాంకులో రెండు సంవత్సరాలు ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆతర్వాత కుక్కునూరులో ఏఈవోగా పనిచేసి పదోన్నతిపై 2009నుంచి ఏన్కూరు మండల వ్యవసాయ అధికారిగా పని చేస్తున్నాను.

### రైతే రాజు..

ఎవరేమనుకున్నా దేశానికి అన్నం పెట్టే రైతే రాజు. అన్నదాత తాను పండించిన పంటకు తానే ధర నిర్ణయించే రోజు రావాలి. ఆరోజే నిజమైన పండుగ.

---

వేధింపుల ఫిర్యాదుకు
కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక యాప్
నేరుగా ఫిర్యాదు.. ఢిల్లీ కేంద్రంగా చర్యలు
వివరాలన్నీ గోప్యం
సద్వినియోగం మేలు







# బాలికలకు భరోసా..

www.ncpcr.gov.in

**లైంగిక వేధింపుల ఫిర్యాదులను నేరుగా ఢిల్లీ స్థాయిలో ఫైల్ చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్, ఆండ్రాయిడ్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. స్థానిక అధికారులతో ఏమాత్రం సంబంధం లేకుండా నేరుగా ఉన్నత స్థాయికి కమిటీకి బాధితులు వివరాలు అందజేయవచ్చు. ఈ వివరాలతో ఈ వారం తరుణి ప్రత్యేక కథనం మీ కోసం...**

**- అశ్వారావు పేట రూరల్**

బాలికలపై అఘాయిత్యాలు పెరిగిపోతుండటంతో అందరిలోనూ ఆందోళన నెలకొంటుంది. పదేళ్లలోపు బాలికలపై జరుగుతున్న లైంగికదాడులను తలచుకుంటేనే భయం వేస్తుంది. చట్టాలు ఎన్ని ఉన్నా ఆశించిన మార్పు రావటంలేదు. చాలామంది నేరానికి పాల్పడిన వారికి భయపడటం, తమ పరువు ఎక్కడ పోతుందోననే ఆందోళనతో, ఎదుటి వ్యక్తి ఆర్థిక, అంగబలం, రాజకీయ అండలు చూసి పోలీస్‌స్టేషన్ మెట్లే ఎక్కటం లేదు. ఈ నేపథ్యంలో అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అఘాయిత్యాలకు పాల్పడిన వారికి శిక్షంచటంతో పాటు ఫిర్యాదుచేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఈయాప్‌ను వినియోగించి చేసిన ఫిర్యాదుపై ఉన్నతస్థాయిలో విచారణ చేసి నేరనియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటారు.

**ఆన్‌లైన్‌లోనే కాకుండా నేరుగా ఫిర్యాదు చేయడానికి హెల్ప్ లైన్ నెంబర్లు ఉన్నాయి. ఫోన్‌నెం. 9868235077, టోల్‌ఫ్రీ నెం. 1098.**

### ఢిల్లీ కేంద్రంగా చర్యలు

కేంద్రం రూపొందించిన ఈయాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ఢిల్లీ కేంద్రంగానే చర్యలు చేపడతారు. బాధితులు చేసిన ఫిర్యాదులను ఢిల్లోలోని కేంద్ర ప్రత్యేక బృందం పర్యవేక్షణలో కొనసాగుతాయి. ఈయాప్ ద్వానా వచ్చిన ఫిర్యాదులను సంబందిత అధికారులు స్త్రీ, శిశుసంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయానికి, జిల్లా కేంద్రానికి సమాచారం ఇస్తారు. బాలల సంరక్షణ అధికారి సిబ్బంది కూడా సహకరించి వెంటనే విచారణ జరుపుతారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపే అధికారులకు ఫిర్యాదు ఎవరు చేశారన్న సమాచారం అందించరు. దీంతో వందశాతం పారదర్శకతతో విచారణ జరిపి పోలీసుల సహకారంతో కేసును నమోదు చేస్తారు. ఎప్పటికపుడు విచారణ కేసుకు సంబందించిన పురోగతి వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఫిర్యాదుదారులకు రక్షణ, నేరానికి పాల్పడే శిక్ష పడేలా యంత్రాంగం తోడ్పాటునిస్తుంది. దీంతో బాధితులకు న్యాయం జరుగుతుంది.

### అవగాహన కల్పిస్తేనే

మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్నిచట్టాలు తీసుకువచ్చినా సరియైన అవగాహన లేక ఆశించిన మేర ప్రయోజనం కలగటం లేదు. ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఈయాప్‌పైనా అవగాహన సరిగా లేదు. ఈ నేపథ్యంలో బాలికలకు పూర్తిస్థాయిలో భరోసా కలిగించాలంటే దీనిపై విస్తృంతగా అవగాహన కలిగించాల్సిన ఆవశ్యకత ఉంది. అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టి యాప్‌ను అందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలి.

### ప్రత్యేక యాప్

డెస్కటాప్‌పైనే కాకుండా మొబైల్‌లో కూడా ఈ సైట్‌ను ప్రత్యేక యాప్ ద్వారా సందర్శించి ఫిర్యాదును చేయడానికి అవకాశం ఉంది. బాధితులు ఫిర్యాదు చేయడానికి ఈ అప్లికేషన్ ఎంతో ఉపకరిస్తుంది.




కేంద్ర ప్రభుత్వం బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాల నివారణలో భాగంగా ప్రత్యేకంగా సైట్‌ను ఏర్పాటు చేసింది. www.ncpcr.gov.in అనే వెబ్‌సైట్‌ను తెరవాలి. అక్కడ వెంటనే ఫిర్యాదుల విభాగం ముఖచిత్రం కనిపిస్తుంది. అందులో కుడివైపు కిందిభాగాన ఎర్రరంగులో ఇంటర్‌నెట్ ఫిర్యాదు(ఆన్‌లైన్ కంప్లైంట్) అనే పేరు కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే సాధారణంగా చిన్నారులు ఎన్ని రకాల వేధింపులకు గురవుతారో అన్ని రకాల చిత్రాలు కనిపిస్తాయి. చిన్నారులపై అఘాయిత్యం జరిగేందుకు ఆస్కారమున్న ఆరు ప్రాంతాలు ఆటస్థలాలు, దుకాణం, రహదారి మీద,

### ఫిర్యాదు చేసే విధానం ఇలా

పాఠశాల, పాఠశాలకు వాహనాల్లో వెళ్లేటపుడు, బహిరంగ ప్రదేశాల్లో బాలికలతో అనుచిత ప్రవర్తించటం శరీర భాగాల చిత్రీకరణ వంటి అంశాలను చిత్రాల రూపంలో పెట్టారు. చిన్నారులపై జరిగిన హింస స్వభావాన్ని అనుసరించి యాప్‌లోని చిత్రంపై క్లిక్‌చేయాలి. అనంతరం ఫిర్యాదు పత్రంలో బాధితుల వివరాలు, జరిగిన సంఘటన వివరాలను పత్రంలో పొందుపరిచిపంపాలి. ఫిర్యాదుకు సంబంధించిన సమగ్ర సమాచారం ఉండటంతో ఫిర్యాదుకు ఇబ్బందులు పడాల్సిన పనిలేదు. యాప్ కూడా pocso పేరుతో గూగుల్ ప్లే స్టోర్‌లో నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



---

# మెడికల్ బోర్డు ధ్రువీకరిస్తే మరొకరికి ఉద్యోగం

**బోనకల్, జనవరి 3:** జీవో నెం 66, తేదీ. 23-10-2008 ప్రకారం నిబంధనలకు లోబడి ఉద్యోగం చేసేవారు అనారోగ్యం పాలయితే, శాశ్వతంగా విధులు నిర్వర్తించలేరని జిల్లా మెడికల్ బోర్డు ధ్రువీకరిస్తే మెడికల్ ఇన్వాలిడేషన్‌కు అర్హత ఉంటుంది. వారిని రిటైర్మెంట్ చేసి కుటుంబంలో మరొకరికి జూనియర్ అసిస్టెంట్ స్థాయికి మించకుండా కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇచ్చే అవకాశంఉంది. ఎఫ్ఆర్-18, ఏపీఎల్ఆర్-1933లోని రూల్-5 ప్రకారం ఐదేళ్లకు మించి గైర్హాజరు అయిన ఉద్యోగి, తన ఉద్యోగానికి రాజీనామా చేసినట్లుగా భావించాలి. తిరిగి ఉద్యోగంలో చేరాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. జీవో 133, తేదీ. 3-5-1974, మెమో.49643 తేదీ. 6-10-1974 ప్రకారం ఇంక్రిమెంట్ అనేది మొదటి నెల అవుతుంది. జీవోఎంఎస్ 197, తేదీ. 06-07-2006ప్రకారం సివిల్ సర్జన్ ర్యాంక్ తగ్గని తత్సంబంధిత వైద్యులు అంగవైకల్యం ఉన్నట్లు ధ్రువీకరిస్తే కన్వీయన్స్ అలవెన్స్‌కు అర్హులవుతారు. సీఎల్ తప్పించి మరి ఏ సెలవులోనూ ఈ అలవెన్స్ ఇవ్వరు. జీవోఎంఎస్ 262, తేదీ. 25-8-1980 ప్రకారం సస్పెన్షన్ కాలంలో కూడ ఇవ్వరు.



---

# ఆ ఐదు కుటుంబాలకే.. అరుదైన భాగ్యం

## రామయ్య సేవలో కౌశికస, హరితస, ఆత్రేయస, భరద్వాజస, కౌండిన్యస గోత్రాల అర్చకులు

**భద్రాచలం, జనవరి 3:** ఎవరికి దక్కని అరుదైన భాగ్యం ఆ ఐదు కుటుంబాలకే దక్కింది. గోదావరి నదీ తీరాన భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని నిర్మించిన తరువాత ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు భక్తరామదాసు తమిళనాడు రాష్ట్రంలోని శ్రీరంగం నుంచి ఐదు గోత్రాల వారిని తీసుకొచ్చారు. కౌశికస, హరితస, ఆత్రేయస, భరద్వాజస, కౌండిన్యస గోత్రాల వారిని భద్రాచలం తీసుకురాగా ఇందులో కౌండిన్య గోత్రికులు ప్రస్తుతం లేరు. కాగా ఇటీవల గొట్టిపుళ్ల వంశానికి చెందిన వారు సైతం ఉద్యోగ విరమణ చేయడంతో వారి వారసులు లేక ఆ వంశం వారు ప్రాతినిధ్యం వహించడం లేదు. ప్రస్తుతం అమరవాది, కోటి, పొడిచేటి వంశాలకు చెందిన వారు మాత్రమే రామయ్యకు నిర్వహించే వైదిక కార్యక్రమాల్లో సేవ చేసే భాగ్యం దక్కించుకున్నారు. కొన్ని శతాబ్దాలుగా భద్రాద్రి రామయ్యకు పూజా కార్యక్రమాలు వీరు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా వీరందరు పరస్పరం దూరపు బంధువులే కావడం విశేషం.



## 8న 'ఎస్‌సీఎస్‌డీఎఫ్' పర్యవేక్షణ కమిటీ సమావేశం

8 **అధికారులకు కలెక్టర్ లోకేష్‌కుమార్ ఆదేశం**

**ఖమ్మం సంక్షేమవిభాగం, జనవరి 3:** జిల్లాలో షెడ్యూల్డ్‌కులాల అభివృద్ధిపై ఈ నెల ఎనిమిదో తేదీ మధ్యాహ్నం 12.30గంటలకు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ పర్యవేక్షణకమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వశాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి ప్రత్యేక నిధి(ఎస్‌సీఎస్‌డీఎఫ్) వినియోగంపై సమీక్షాసమావేశం నిర్వహించనున్నారు. 2017 ఆగస్టునుంచి డిసెంబరు వరకు అన్ని ప్రభుత్వశాఖలు వారికి కేటాయించిన 'ఎస్‌సీఎస్‌డీఎఫ్' నిధుల మంజూరు వినియోగంపై సమీక్షించనున్నారు. ఈ సమావేశానికి సాంఘికసంక్షేమ శాఖ డైరెక్టర్ ముఖ్యఅతిథిగా వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

## జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ జట్లు సిద్ధం

8 **అసోసియేషన్ జిల్లా కార్యదర్శి షఫీ వెల్లడి**

**ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 3:** ఈ నెల 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే నాలుగో తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే జిల్లా అథ్లెటిక్స్ జట్లను అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎండీ షఫీ బుధవారం వెల్లడించారు. ఎంపికైన జట్ల వివరాలివీ.

**బాలుర విభాగంలో..**

'అండర్-10'లో ఎం.ప్రకాష్, ఎం.గోవర్ధన్,.. 'అండర్-12'లో బి.శ్రీను, కె.నీరజారెడ్డి, ఆర్.సాయికిరణ్, ఎండీ ఆదిల్, 'అండర్-14'లో టి.సాయిగణేష్, ఎస్‌కే కరీం, ఎస్‌కే రహీం, ఇ.గణేష్, కె.తిరపతిరావు

**బాలికల విభాగంలో..**

'అండర్-10'లో బి.మాధవి, బి.కళ్యాణి, 'అండర్-12'లో బి.వైశాలి, ఎస్.ప్రణీత, వి.సంగీత, ఎస్.ప్రతిభ, హెచ్.మహేశ్వరి, 'అండర్-14'లో డి.శివాని, ఎ.మైథిలి, ఎ.పూజిత, ఎ.అక్షిత, సీహెచ్. రిషిత, ఇ.అంకిత ఎంపికయ్యారని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి షఫీ తెలిపారు. ఎంపికైన వారు తహసీల్దార్ ధ్రువీకరించిన వయస్సు సర్టిఫికెట్లతో హాజరయ్యేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు.


ఆంధ్రజ్యోతి DAILY క్లాసిఫైడ్స్

**DISTANCE EDUCATION**

V Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. Cell: 9848460142, 9490519191

KAK- 17-18/16

**WANTED**

5 ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931

AJY_438657

**PLOT FOR SALE**

కంచికచర్ల పరిటాల, NH-9 హైవే దగ్గరలో అప్రూవల్ ఫ్లాట్స్ చ.గ. రూ.4,200/-, CRDA No.6/2017 చ.గ. రూ.4,300/- సంప్ర. సెల్:88970 04726, 83280 34858

AJB-637706

**LOANS**

5 అపరిమిత రుణాలు!!! ఆస్తి పై విద్యార్థులకు, రైతులకు, కొత్త వ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంకు తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. Unlimited Finance. ఫోన్: 8054949494, 8054959595 AJH-510

**GOLD FINANCE**

సంప్ర॥ సెల్ : 99515 29962 బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్

AJB-442417

**GOLD FINANCE**

బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 95739 44799

AJB-442471

**GOLD FINANCE**

బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 91606 90477

AJB-442476

**GOLD FINANCE**

Govt. Regd. 100% Genuine బంగారం బ్యాంకులలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్ సెల్ : 96520 89999

AJB-442480

**పాఠకులకు సూచన:**

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

**బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.**

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

**ప్రకటనల కొరకు సంప్రదించవలసిన నెంబర్లు**

BHADRACHALAM 9985411347

KOTHAGUDEM 9985401698 9985400885

KHAMMAM 9985406151 9985411337


# వామపక్ష, లౌకికశక్తుల ఐక్యతదిశగా కృషి

8 **సీపీఐ సీనియర్‌నేత పువ్వాడ నాగేశ్వరరావు**

**ఖమ్మం అర్బన్, జనవరి 3:** దేశంలో వామపక్ష, లౌకికశక్తుల ఐక్యతదిశగా కృషి జరుగుతోందని సీపీఐ సీనియర్‌నేత పువ్వాడ నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన పార్టీ జిల్లా కార్యవర్గసమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలోని మతోన్మాద ఎన్డీఏకు, రాష్ట్రంలోని ఫ్యూడల్ టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయంగా వామపక్షశక్తులతో తృతీయ కూటమి నిర్మాణం జరుగుతోందన్నారు. వామపక్ష శక్తుల బలోపేతానికి గ్రామస్థాయిలో సీపీఐని పటిష్ఠపరచాలని పిలుపునిచ్చారు. ట్రంప్ విధానాల ఫలితంగా మన దేశంలోని విద్యార్థులు, ప్రవాసభారతీయ(ఎన్నారై) ఉద్యోగులు ఇబ్బందుల్లోపడే ప్రమాదం ఉందన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వం.. అమెరికాకు దాసోహం అన్న చందంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బీజేపీ క్రమంగా ప్రజాదరణ కోల్పోతోందని, ఇందుకు గుజరాత్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. దేశంలో ప్రజాతంత్ర లౌకికశక్తులపై దాడులుకూడా అధికమయ్యాయని గౌరీ లంకేషను హత్యచేయడం ఇందుకు పరాకాష్ట అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాకర్షక విధానాలు ప్రకటించి అధికారంలోకివచ్చినా.. హామీలు నెరవేర్చటంలో విఫలమైందన్నారు. లంబాడీ, ఆదివాసీతెగలమధ్య చిచ్చుపెట్టి ప్రభుత్వం చోద్యంచూస్తోందని విమర్శించారు. ప్రజలు స్వేచ్ఛగా తమ నిరసనలుతెలిపే హక్కునూ కాలరాస్తోందన్నారు. దీంతో వామపక్షశక్తులు ఏకంకావల్సిన పరిస్థితి ఏర్పడిందని, వామపక్షాల ఐక్యతకు త్యాగాలుచేసిన చరిత్ర సీపీఐకి ఉందని పువ్వాడ అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 17,18,19తేదీల్లో ఏదులాపురంలో జరిగే సీపీఐ 21వజిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టీవీ చౌదరి, నాయకులు పోటుప్రసాద్, మహ్మద్ మౌలానా, శింగు నరసింహారావు, దండి సురేష్, యర్రా బాబు, షేక్ జానిమియా పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న పువ్వాడ నాగేశ్వరరావు

## లారీ యజమానులు, ఖరీదుదారులకు మధ్య వివాదం

**ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 3:** ఖమ్మంనగరంలోని వ్యవసాయమార్కెట్‌లోని పత్తియార్డులో బుధవారం లారీ యజమానులు, పత్తి ఖరీదుదారులకు స్వల్ప వివాదం తలెత్తింది. ఇప్పటివరకు లారీలో పత్తిని లోడింగ్ సమయంలో ఖరీదుదారుడు, హమాలీలకు ఎగుమతి తాలుకు నగదును చెల్లిస్తున్నాడు. ప్రస్తుతం లారీ దిగుమతి సమయంలోనూ హమాలీఖర్చును ఖరీదుదారులే చెల్లించాలని లారీ యజమానులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఖరీదుదారులకు, లారీ యజమానులకు వివాదం తలెత్తి సుమారు గంటసేపు లారీలు మార్కెట్‌కు రాకపోవడంతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా లారీయజమానులు.. 'ఈ రోజువరకు సరుకును తీసుకెళ్తాం.. రేపటినుంచి తమ అసోసియేషన్‌లో మాట్లాడిన తర్వాతనే మళ్లీ మార్కెట్‌కు వస్తాం'.. అని తెగేసిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

## ప్రభుత్వస్థలంలో అక్రమ కట్టడాల కూల్చివేత

8 **తొలగించొద్దని అధికారులతో వాగ్వివాదం** 8 **పోలీసుల బందోబస్తుతో నిర్మాణం తొలగింపు**





జేసీబీతో ప్రార్థనమందిరాన్ని తొలగిస్తున్న అధికారులు .. నిర్వాకులకు సర్దిచెబుతున్న తహసీల్దారు శ్రీలత

**ఖమ్మం సాంస్కృతికం, జనవరి 3:** ఖమ్మం నగరంలోని ఎన్నెస్పీ రోడ్డులో ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన ప్రార్థనమందిరాన్ని బుధవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్నెస్పీ) క్యాంపు గేటుపక్కన ప్రభుత్వ భూమిలో గత కొన్నాళ్లుగా నిర్వహిస్తున్న ప్రార్థన మందిరాన్ని ఆనుకుని మరికొంత నిర్మాణపనులు చేపట్టేందుకు యత్నించడంతో రెవెన్యూ, మునిసిపల్ అధికారులు ఈ విషయాన్ని గమనించారు. వెంటనే పూర్తిగా అక్రమ కట్టడాన్ని తొలగించారు. టూటౌన్ సీఐ రాజిరెడ్డి సిబ్బందితో సంఘటనస్థలానికి చేరుకుని, బందోబస్తును ఏర్పాటుచేశారు. మందిరాన్ని కూల్చివేస్తుండగా.. నిర్వాహకులు తీవ్ర స్థాయిలో ప్రతిఘటించి అధికారులు, పోలీసులతో తీవ్ర వాగ్వివాదానికి దిగారు. వెంటనే అర్బన్ తహసీల్దార్ శ్రీలత, ఆర్‌ఐలు, సీఐ రాజిరెడ్డి ఎంతసర్దిచెప్పినా.. కూల్చొద్దంటూ నిర్వాహకులు మందిరానికి అడ్డుగానిలిచి, వాగ్వివాదానికి దిగారు.

**పోలీసుల జోక్యంతో కూల్చివేత..**

మందిర అక్రమనిర్మాణ విషయమై చివరకు పోలీసుల జోక్యం అనివార్యమైంది. మందిర నిర్వాహకులను అడ్డుతొలగించి, నిర్మాణాన్ని కూల్చివేశారు. ప్రభుత్వ స్థలంలో అక్రమకట్టడాలు చేపట్టొద్దని, మందిరాన్ని ఖాళీచేయాలని సూచించారు. అయినా.. నిర్వాహకులు వినడంలేదని, చివరకు కూల్చివేశామని పోలీసులు పేర్కొన్నారు. తమకు అవసరమైన న్యాయం చేస్తామని మందిర నిర్వాహకులకు అధికారులు హామీనిచ్చారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDL: DISTRICT JUDGE : RR DIST. AT : L.B.NAGAR**

**O.S.No. 321 OF 2013.**

Between:

A. PRABHU ...Plaintiff

AND

Oriental Bank of Commerce, Secunderabad Branch, Secunderabad, Rep: by its Senior Manager and Others ...Defendants

To,

1. Mr. V.T.S Subramaniam, S/o V.Kumaraswamy, aged about 29 Years, Occ: Managing Partner, M/s. Prabhu Digital Unit, R/o 25-40-26, Street No.9, S.B.I Colony East Anand Bagh, Secunderabad.

**As Defendant No.3 in the above suit.**

2. M/s. Rohini Enterprises, by its Sole Proprietor, Mr. D. Maheshbabu, S/o. D.Madusudhan, aged about 33 Years, R/o. Plot No. 102, Kalyan Nagar, Opp: A.G's Colony Road, Hyderabad.

**As Defendant No.6 in the above suit.**

3. Mr. D.Madhusudhan, S/o. Laxminarayana, Aged 61 Years, R/o H.No. 7-3-118/N, Vijayanagar Colony, By-Pass Road, Khammam District.

**As Defendant No.8 in the above suit.**

**...Defendants.**

Whereas the Plaintiff has filed the above suit against you for suit for Declaration and Cancellation of Sale deeds, the above suit is posted to 06.02.2018 for your appearance. You are hereby i.e., Mr. V.T.S Subramaniam, M/s. Rohini Enterprises, by its Sole Proprietor, Mr. D.Maheshbabu, Mr. D.Madhusudhan, Summoned to appear either in persons or through your pleader with your defence if any at 10-30 AM. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)

**Sd/- SONAILA SATHYANARAYANA, B.RAMAKRISHNA, Advocates,**

H.No. 8-35, Street No.4, Venkateshwaranilayam, Madhurapuri Colony, Dilsukhnagar, Hyd-60.

**Cell No. 9849117626.**

COUNSEL FOR THE PLAINTIFF.


## ఉపకారవేతనాల మార్గదర్శకాల్లో మార్పులు

8 **రేపు అవగాహన సమావేశం: ఎస్‌డబ్ల్యూ డీడీ సత్యనారాయణ**

**ఖమ్మం సంక్షేమవిభాగం, జనవరి 3:** 2017-18 విద్యాసంవత్సరానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖద్వారా మంజూరుచేసే పోస్టు ఉపకారవేతనాల్లో మార్గదర్శకాలు మార్పులు జరిగాయని సాంఘికసంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పూర్తిస్థాయి మార్గదర్శకాలను వివరించేందుకు ఈ నెల 5న ఖమ్మంనగరంలోని అంబేద్కర్‌భవన్‌లో మధ్యాహ్నం 2.30గంటలకు సమావేశం ఏర్పాటుచేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రధాన అధ్యాపకులు హాజరుకావాలని డీడీ కోరారు.


**వైద్య ఆరోగ్యశాఖ, ఖమ్మం జిల్లా**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, తేది.03.01. 2018 నుండి 10.01.2018 వరకు వైద్య ఆరోగ్యశాఖ DEIC నందు కల వివిధ డిపార్ట్‌మెంట్స్ వైద్య పరికరాల కొరకు టెండర్ ప్రక్రియ ప్రారంభించనైనది. కావున అర్హులైన మెడికల్ మరియు సర్జికల్ ఏజెన్సీలు 2000/- (అక్షరాల రెండు వేల రూపాయలు) జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, ఖమ్మం గారి పేరు మీద DD తీసి టెండర్ వేయగలరు. తేది.12.01.2018, 3PMకి జాయింట్ కలెక్టర్, ఖమ్మం ఆధ్వర్యంలో టెండర్ తెరవబడును.

ఇట్లు

**జిల్లా సమన్వయకర్త RBSK**

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం, ఖమ్మం**

### పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**సత్తుపల్లి రూరల్, జనవరి 3:** ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు బీరెల్లి లాజర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. బుధవారం తహసీల్దార్ దొడ్డే పుల్లయ్యకు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.



# ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

**● ఆమె చేసిన సేవలను గుర్తుచేసుకుని ఘన నివాళి ● పలువురు ఉపాధ్యాయులకు సన్మానం**



కల్లూరులో అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయురాలు

**సత్తుపల్లి, జనవరి 3:** సావిత్రీబాయి పూలే 187వ జయంతిని సత్తుపల్లి పట్టణంతోపాటు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పాలపాటి గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టణ ఎస్సై వసంత్ కుమార్ మాట్లాడుతూ దేశంలో మొదటి ఉపాధ్యాయురాలిగా పనిచేసి, దేశానికి ఎంతో పేరు తెచ్చారన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై రాజు, టీమాస్ జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, షీటీమ్ సబ్‌డివిజన్ ఇన్‌చార్జ్ సుధారాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల రమేష్, ఎం.శివ, నివాస్, డీజై, రమేష్, సునీల్, ప్రియాంక, సంధ్య, వరలక్ష్మి పాల్గొన్నారు. పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమసంఘం కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో భాగంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం నాయకులు నారాయణవరపు శ్రీనివాసరావు, వంట సత్యనారాయణ, రాఘవాచారి, సామేలు, దుస్సా వెంకటేశ్వరరావు, డి.రాంబాబు, రామిశెట్టి కృష్ణ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చక్రపాణి, కంకటి వెంకటేశ్వరరావు, మురళీబోసు, వెంకటేష్ పాల్గొన్నారు.

**వేంసూరులో:** సావిత్రీబాయి పూలే జయంతిని వేంసూరు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు అర్వపల్లి గోపాలరావు, అర్వపల్లి జగన్మోహనరావు, కొత్తా సత్యనారాయణ, రావూరి రాములు, రాయల చెన్నారావు, మల్లూరి చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, పాతిమున్నీసాలు పాల్గొన్నారు.

**కల్లూరులో:** సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా వరంగల్‌లోని హన్మకొండలో డివిజన్‌స్థాయిలో సావిత్రీబాయి పూలే సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కల్లూరుకు చెందిన మహిళా ఉపాధ్యాయురాలు దిగుమర్తి శిరీష సావిత్రీబాయిపూలే అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా కల్లూరు మండల పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు పాకాల రమేష్, వరకా రామారావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు. బాలికోన్నత పాఠశాలలో టీమాస్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రీబాయి పూలే వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా హెచ్ఎం శ్రీలక్ష్మిని సన్మానించారు. కార్యక్రమాల్లో టీఎస్ యూటీ ఎఫ్, టీమాస్, ఎస్ ఎఫ్ఐ, సంఘ నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు, ఎస్.సతీష్, ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయురాలు అనురాధ, శేషారత్నం, సరస్వతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

**పెనుబల్లిలో:** వీఎం బంజర్‌లో టీమాస్ ఆధ్వర్యంలో బుధవారం సాయిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమం టీమాస్ మండల కన్వీనర్ రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సావిత్రీ బాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి మండల చైర్మన్ కె.దేవమందిరం మాట్లాడారు. ఈకార్యక్రమంలో టీమాస్ మండల నాయకులు మామిళ్ల వెంకటేశ్వర్లు, తడికమళ్ల చిరంజీవి, శ్రీనివాసరావు, మరీదు వాసు, ఎస్కే బాషా, నాగకృష్ణ, ఏడుకొండలు పాల్గొన్నారు.

**తల్లాడలో:** ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రిబాయ్‌పూలే జయంతిని బుధవారం బాలభారతి విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి టీమాస్ నాయకులు సత్తెనపల్లి నరేష్, శీలం పకీరమ్మ, తమ్మిశెట్టి నాగమణి, శ్రీను, కోటగిరి రాధ, కోటగిరి ప్రవీణ్, హెచ్‌ఎం గౌసియా పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ జి.శిరీషకు వినతి పత్రం సమర్పించారు. తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో కూడా సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు మక్బుల్‌పాషా, ఈలప్రోలు నర్సింహారావు, షేక్.నాగూల్‌మీరా, హన్మంతు, గౌరీ, రఫీ, కోటయ్య, పాషా పాల్గొన్నారు.






పెనుబల్లిలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం, సావిత్రీబాయిపూలేకు నివాళులర్పిస్తున్న టీమాస్ నాయకులు, తల్లాడ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న టీమాస్ నాయకులు, మాట్లాడుతున్న ఎస్ఐ

## విద్యార్థులకు వైద్యపరీక్షలు

**తల్లాడ, జనవరి 3:** రాష్ట్రీయ బాలస్వస్థత కార్యక్రమంలో భాగంగా తల్లాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడే విద్యార్థుల అనారోగ్యస్థితిని బట్టి మండల ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రధాన ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కంచర్ల రజని, బండారు శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు సలాది రామారావు, పార్మాసిస్టు రమణి, ఆరోగ్య కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

## ఓడీఎఫ్‌గా రామన్నపాలెం

**ప్రకటించిన అధికారులు**

**వేంసూరు, జనవరి 3:** వేంసూరు మండలంలోని రామన్నపాలెం గ్రామాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత (ఓడీఎఫ్) గ్రామంగా బుధవారం అధికారులు ప్రకటించారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి కుక్కపల్లి నాగమణి అధ్యక్షతన జరిగినసమావేశంలో ఎంపీడీవో బండి గోవిందరావు, ఈవోఆర్డీ బి.అశోక్ మాట్లాడుతూ ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించడానికి సహకరించిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్మించిన మరుగుదొడ్లను అందరూ ఉపయోగించినప్పుడు దానికి సార్ధకత చేకూరుతుందన్నారు. వీటిని ఉపయోగించకుండా బహిరంగ మల, మూత్ర విసర్జనకు పాల్పడితే సదరు వ్యక్తులకు జరిమానా విధించడం, సంక్షేమ పథకాలు నిలిపివేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లను అధికారులు పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎస్సై వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఎస్.రాజగోపాలకృష్ణ, సురేష్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో సూరయ్య, ఎంపీటీసీ బల్లం నాగేశ్వరరావు, టీఆర్ఎస్ నాయకులు వెల్ది జగన్మోహనరావు, వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

## పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం



నగదును అందచేస్తున్న దయానంద్

**సత్తుపల్లి, జనవరి 3:** సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్ జడ్పీఎస్ఎస్‌పాఠశాల అభివృద్ధికి రూ.25వేల నగదును దిశా కమిటీ సభ్యుడు, టీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అందజేశారు. బుధవారం దయానంద్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దయానంద్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకుని విద్యాబుద్ధులు నేర్చుకుని నేడు వైద్యుడిగా, రాజకీయ నాయకుడిగా ఎదిగానని, తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికోసం తనవంతు సహాయంగా రూ.25వేలు అభివద్ధికోసం అందజేయడంతో పాటు పది సంవత్సరాలు రూ.25వేలు చొప్పున డిపాజిట్‌చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దయానంద్ సతీమణి డాక్టర్ రాగమయి, తల్లి డాక్టర్ మట్టా ఆరోగ్యం, పాఠశాల హెచ్‌ఎం ఎన్.రాజేశ్వరరావు, స్నేహితులు ఫయాజ్, మురళీరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై దాడి

**● ఏడుగురి అరెస్ట్**

**కల్లూరు, జనవరి 3:** కల్లూరు మండలంలోని లక్ష్మీపురం గ్రామసమీపాన తంగిడి ప్రాజెక్టు ప్రదేశంలో కోడిపందాలు ఆడుతున్న స్థావరాలపై స్థానిక పోలీసులు మంగళవారం సాయంత్రం దాడిచేశారు. ఈసంఘటనకు సంబంధించి ఎస్సై పవన్‌కుమార్ తెలిపిన సమాచారం ప్రకారం.. లక్ష్మీపురం గ్రామ సమీపాన కోడిపందాలు జరుగుతున్న సమాచారం అందడంతో తమ సిబ్బందితో కలిసి దాడిచే శాము. సంఘటనా ప్రదేశంలో ఐదు కోడి పుంజులు, రూ.2350 నగదు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనపరచుకున్నామని, అందుకు కారకులైన 24మంది వ్యక్తులపై కేసునమోదుచేయగా 17మంది పరారీలో ఉన్నారు. ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. నిందితులు లక్ష్మీపురం, బోడిమల్లె గ్రామానికి చెందినవారని తెలిపారు.

## మదర్సాను పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి రూరల్, జనవరి 3:** సత్తుపల్లి పట్టణంలోని మదర్సాను సత్తుపల్లి శాసనసభ్యుడు సండ్రవెంకటవీరయ్య బుధవారం పరిశీలించారు. మదర్సా ఆవరణ లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వర్షాకాలంలో వరదనీరు నిల్వ ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుటున్న నేపథ్యంలో మదర్సా బాధ్యులు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను కలిసి సమస్యను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సింగరేణి పీవోతో మాట్లాడి మదర్సాలో మట్టిని తోలించి చదును చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.10లక్షలను కేటాయించి మదర్సా ఆవరణను శుభ్రంచేసి మట్టిని తోలించి చదును చేయించారు. ఈపనులను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరిశీలించారు. అనంతరం మదర్సా బాధ్యులు, పలువురు ముస్లింలు సండ్రను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈకార్యక్రమంలో మదర్సా బాధ్యులు దిలావర్‌ఖాన్, మున్వర్‌హుస్సేన్, రఫీ, బుజ్జి సాహెబ్, మునీర్, మదీనా పాషా, రెహమాన్, చాంద్‌పాషా, టీడీపీ నాయకులు కూసంపూడి మహేష్, దొడ్డా శంకరరావు, అద్దంకి అనిల్, వల్లబనేని పవన్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సండ్రను సన్మానిస్తున్న మదర్సా బాధ్యులు

### మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

**పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చే రువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం**

| | |
|---|---|
| సత్తుపల్లి | 9985411343 |
| సత్తుపల్లి రూరల్ | 8501943215 |
| వేంసూరు | 9966944799 |
| పెనుబల్లి | 9949931415 |
| కల్లూరు | 9491541765 |
| తల్లాడ | 9866673481 |

### సినిమాలు

**సత్తుపల్లి**

| | |
|---|---|
| ● శ్రీనివాస | ఒక్కక్షణం |
| ● శ్రీబాలాజీ | హలో |
| ● సాయి బాలాజీ | ఎంసీఏ |
| ● శ్రీకృష్ణ | దెయ్యం ఉందా లేదా |

# బెల్లం లారీ స్వాధీనం

- కిరాణా వ్యాపారులపై బైండోవర్ కేసులు
- సంక్రాంతికోసం దిగుమతి చేసుకున్నామంటున్న వ్యాపారులు

**కల్లూరు, జనవరి 3:** సంక్రాంతి పండుగను పుర స్కరించుకొని కల్లూరు పట్టణంలోని పలు కిరాణా షాపుల్లో విక్రయాలకోసం దిగుమతి అవుతున్న పది టన్నుల బెల్లం లారీని బుధవారం పోలీస్, ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు .. కల్లూరు మెయిన్ సెంటర్‌లోని పలువురు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో పదిటన్నుల బెల్లాన్ని కొనుగోలుచేసి నేరుగా వేబిల్లుతో కల్లూరుకు తీసుకువచ్చారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలు పిండి వంటల్లో, అరిసెల్లో బెల్లాన్ని ఎక్కువగా వినియోగిస్తారని భావించి తాము బెల్లాన్ని తీసుకొచ్చామని వ్యాపారులు చెబుతున్నారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో కల్లూరులోని కిరాణాషాపులకు బెల్లం దిగుమతి అవుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఆ ప్రదేశానికి చేరుకుని బెల్లం లారీని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**బెల్లం విక్రయాలపై నిషేధం....**

తెలంగాణ రాష్ట్రంలో కాపుసారాను పూర్తిగా నిషేధించే క్రమంలో కిరాణా షాపుల్లో బెల్లం విక్రయాలపై రాష్ట్ర పోలీస్, ఉన్నతాధికారులు మౌఖికంగా నిషేధం విధించారు. కిరాణా షాపుల్లో బెల్లం అమ్మకాలు జరపవద్దని ముందస్తుగానే కల్లూరులో వారంరోజుల క్రితం 30 మంది కిరాణా వ్యాపారులపై ఎక్సైజ్ శాఖ వారు బైండోవర్ కేసులు నమోదుచేశారు.

**పిండివంటలకోసమే అంటున్న వ్యాపారులు**

సంక్రాంతి పండుగ సందర్భంగా అరిసెల్లో బెల్లం వాడకానికి తెలంగాణ ప్రజలు అధిక ప్రాధాన్యతనిస్తారని స్థానిక వ్యాపారులు అంటున్నారు. బెల్లం లేకపోతే వంటలు చేయడం సాధ్యపడదని వారు తెలిపారు. బెల్లం కొరతతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సారా తయారీకి బెల్లం అమ్మితే తమపై చర్యలు తీసుకోవాలే తప్ప ఇలా చట్టపరిధిలో బెల్లం అమ్మినా కేసులు పెట్టడం అన్యాయమన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు బెల్లంపై నిషేధం విధించడంతో కల్లూరు పట్టణంలో సంక్రాంతి పండుగకు తీవ్రంగా బెల్లం కొరత ఏర్పడనుంది. ప్రభుత్వాధికారులు సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకుని కిరాణా షాపుల్లో బెల్లం విక్రయానికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు. ఈమేరకు ఎక్సైజ్ పోలీస్ అధికారులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



లారీని స్వాధీనపరచుకున్న ఎక్సైజ్ అధికారులు

## అటవీ శాఖాధికారులకు వ్యతిరేకంగా భారీ ప్రదర్శన



బురదరాఘవాపురంలో గిరిజనుల ప్రదర్శన

**ఏన్కూరు, జనవరి 3:** మండలపరిధిలోని బురదరాఘవాపురం గ్రామంలో గ్రామీణ పేదలసంఘం ఆధ్వర్యంలో బుధవారం గిరిజనులు, గిరిజనేతర పేదలు అటవీ అధికారులకు వ్యతిరేకంగా భారీ ప్రదర్శన చేశారు. ఈప్రదర్శన ఆగ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి ప్రారంభమై పాత ఊరు మీదుగా ఆర్‌అండ్‌బీ రోడ్డు, బొడ్రాయి సెంటర్ ముత్యాలమ్మగుడి వరకు జరిగింది. అటవీఅధికారులు వేసే ప్లాంటేషన్ నిలిపివేయాలని, పోడుభూములకు పట్టాలివ్వాలని, దున్నేవాడికే భూమి ఇవ్వాలని, అటవీ, రెవెన్యూ భూముల మధ్య తీస్తున్న కందకాలను వెంటనే ఆపివేయాలని, పోడుదారులకు ప్రభుత్వం ఇచ్చిన హక్కుల పత్రాల ఆధారంగా రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడిగె యర్రయ్య, నాయకులు నూకల మల్లయ్య, బాణాల లక్ష్మణాచారి, కల్తీ రామచంద్రయ్య, షేక్.సోందు, పోలెబోయిన రవి, రత్నన, నారాయణ పాల్గొన్నారు.

## ఈపోస్ మిషన్లలో బియ్యం పంపిణీ





వైరా మండలం, ఏన్కూరులో సరుకులు పంపిణీచేస్తున్న డీఎస్‌వో సంధ్యారాణి, తహసీల్దార్ అరుణ

**వైరా, జనవరి 3:** వైరా మండలంలోని రేషన్‌షాపుల్లో ఈపోస్ మిషన్ల ద్వారా బియ్యం పంపిణీని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారిణి సంధ్యారాణి బుధవారం ప్రారంభించారు. ఇకనుంచి ఈపోస్ మిషన్ల ద్వారానే బియ్యం పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఇంజనీర్ నరేంద్ర, గిర్దావర్ వీరయ్యతో కలిసి రేషన్‌షాపుల్లో డీఎస్‌వో పర్యటించి కనెక్షన్లు ఏర్పాటు చేయించారు.

**ఏన్కూరులో:** ఏన్కూరు రేషన్‌దుకాణంలో బుధవారం నిత్యావసర వస్తువుల పంపిణీని ఎలక్ట్రానిక్ కాంటా ద్వారా తహసీల్దార్ అరుణ వినియోగదారులకు అందించారు. ఈకార్యక్రమంలో డీటీ సీహెచ్.నాగరాజు, ఆర్ఐ నళిని, డీలర్లు పాల్గొన్నారు.

## అక్రమాలకు ఈపోస్‌తో చెక్

- కల్లూరు ఆర్డీవో కుముదినిసింగ్



యంత్రాలను ప్రారంభిస్తున్న ఆర్డీవో కుముదినిసింగ్

**సత్తుపల్లి రూరల్, జనవరి 3:** ఈపోస్ యంత్రాల ద్వారా రేషన్ సరుకుల సరఫరాలో అవకతవకలు జరగకుండా, ఖచ్చితమైన తూకంతో సరుకులు లబ్ధిదారులకు అందుతాయని కల్లూరు ఆర్డీవో కుముదినిసింగ్ అన్నారు. బుధవారం సత్తుపల్లి పట్టణంతో పాటుమండలంలోని రేషన్ దుకాణాల్లో ఈపాస్ యంత్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు ఖచ్చితమైన తూకంతో అవకతవకలు జరగకుండా రేషన్ సరుకులను అందించాలనే ఉద్దేశంతో ఈపోస్, మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. సత్తుపల్లి మండలంలో 32 రేషన్ దుకాణాలుండగా బుధవారం 16 దుకాణాల్లో ఈపాస్ మిషన్లను అమర్చామన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ దొడ్డే పుల్లయ్య, డీటీ రాములు, ఈపాస్ సర్వీస్ ఇంజనీర్ మురళి, డీలర్లు పాల్గొన్నారు.

## రానున్న కాలంలో టీమాసే ప్రత్యామ్నాయం

- జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు వీరభద్రం

**ఏన్కూరు, జనవరి 3:** తెలంగాణలో రానున్న కాలంలో టీమాస్ ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా ఆవిర్భవిస్తుందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు జి.వీరభద్రం అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన టీమాస్ సదస్సులో ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయంకోసం అణగారిన వర్గాలంతా ఐక్యం కావాలని కోరారు. అనంతరం సావిత్రీబాయ్‌పూలే 157వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఆకమిటీ సభ్యులు వేదగిరి శ్రీనివాసరావు, నాగరాజు, అశోక్, బాలాజీ, రాయప్ప, పఠాన్, కృష్ణ, వెంకన్న, నస్రేఖాన్, చిన్నజోగయ్య, అమల పాల్గొన్నారు. అనంతరం టీమాస్ మండలకమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా బాణోతు బాలాజీ ఎన్నికయ్యారు.

## టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో ఆల్బర్ట్

**మధిర, జనవరి 3:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2018డైరీ, క్యాలెండర్‌ను బుధవారం ఎంపీడీవో పి.ఆల్బర్ట్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్, జిల్లా కార్యదర్శి పీవీఆర్‌కే.ప్రసాదరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, షేక్.నాగూల్‌మీరా, నారాయణ, కృష్ణయ్య, డాన్‌బాస్కో, సంగమేశ్వరరావు, జానిమియా పాల్గొన్నారు.

### టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో...



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

**చింతకాని, డిసెంబర్ 3:** మండల కేంద్రంలోని ఏమ్మార్సీ కార్యాలయం ఆవరణలో టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీలను స్థానిక ఎంపీడీవో నవాబ్‌పాషా, మండల విద్యాశాఖ అధికారి ఎం.అబ్రహం బుధవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు మల్లిఖార్జనరావు,దేవయ్య నాయకులు కృష్ణారావు, దస్రీ, మాధవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

### పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**కల్లూరు, జనవరి 3:** మండలంలోని కొర్లగూడెం గ్రామంలో టీడీపీ నాయకుడు చిత్తలూరి నాగేశ్వరరావు తల్లి బుధవారం మృతిచెందారు. సమాచారం అందుకున్న సత్తుపల్లి శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులు సుశీల భర్త వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావును పరామర్శించి ఓదార్చారు. కల్లూరులోని కొత్తగూడెం-భద్రాద్రి జిల్లా ఉద్యానవనాధికారి జీనుగు మరియమ్మ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. మరియన్న తండ్రి అప్పయ్య దశదిశ కార్యక్రమాల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.

# వ్యవసాయానికి 24గంటల వద్దు.. తొమ్మిదిగంటలే ముద్దు

**తల్లాడ, జనవరి 3:** వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని, పగటివేళ తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ సరఫరాచేయాలని తల్లాడ మండలం అంజనాపురం రైతులు కోరారు. బుధవారం ఈమేరకు తల్లాడ తహసీల్దార్ జి.శిరీష, ఎన్‌పీడీసీఎల్ తల్లాడ ఏడీఈ హరీష్‌కు రైతులు వినతిపత్రాలు సమర్పించారు. 24గంటలు విద్యుత్ సరఫరా వల్ల బోర్లు, బావుల కింద భూగర్భజలాలు అడుగంటిపోయి మోటార్లు కాలిపోతున్నాయని, పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదూరి పుష్పావతి, ఎంపీటీసీ గురిజాల రామారావు పాల్గొన్నారు.



తల్లాడ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న అంజనాపురం రైతులు

# నియోజకవర్గంలో మాజీ మంత్రి సంబాని పర్యటన

**సత్తుపల్లి, జనవరి 3:** సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ బుధవారం పర్యటించారు. పట్టణంలోని కాంగ్రెస్ సత్తుపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం కిరణ్ సోదరి దయామణి వివాహం అయిన సందర్భంగా దంపతులను ఆశీర్వదించారు. మసీదు రోడ్డులో నివాసం ఉంటున్న మెకానిక్ ఎస్టీ గౌసుద్దీన్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలుకాగా ఆయన్ను పరామర్శించారు. రామాలయం వీధిలో ఉంటున్న ఎస్‌కె.జానీమియా గుండె ఆపరేషన్ నిర్వహించగా ఆయన్ను పరామర్శించారు. గుడిపాడు రోడ్డులో అనారోగ్యంతో బాధపడుతున్న ఎస్టీ నాయకుడు బోగి వీరాస్వామిని పరామర్శించారు. మండలపరిధిలోని నారాయణపురం గ్రామంలో ఇటీవల మృతిచెందిన బండి కనకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుమారుడు బండి లింగారెడ్డిని పరామర్శించారు. వేంసూరు మండలం బీమవరం, రాయుడుపాలెం, రామన్నపాలెం, కుంచపర్తి గ్రామాల్లో పర్యటించి పలువురు కాంగ్రెస్ నాయకులను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొర్రపాటి సాల్మన్‌రాజు, పరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఉడతనేని అప్పారావు, గాదె చెన్నకేశవరావు, పింగళి సామ్యేలు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఖాదర్‌అలీ, జంగం కిరణ్, గోళ్ల అప్పారావు, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు షేక్ నాగుల్‌మీరా, ఎర్రసాని తాతారెడ్డి, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న సంబాని

## మందుల వృథాపై డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆరా

**తల్లాడ, జనవరి 3:** తల్లాడ మండలం అన్నారుగూడెం ఆరోగ్య ఉపకేంద్రంలో సిబ్బంది రోగులకు పంపిణీ చేయాల్సిన విలువైన మందులను వృథాగా బావిలో పడవేసిన, కాల్చి ధ్వంసం చేసిన విషయమై బుధవారం కల్లూరు డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ విచారణ నిర్వహించారు. వైద్య ఆరోగ్యసిబ్బంది మందులు కాల్చి ధ్వంసం చేసిన ప్రదేశాన్ని, పడవేసిన బావిని పరిశీలించారు. విచారణకు ఉన్నతాధికారులు వస్తారనే ముందస్తు సమాచారంతో అప్రమత్తమైన ఏఎన్ఎంలు ఆనవాళ్లు లేకుండా చేసే ప్రయత్నం చేశారు. మందులు వృథా విషయమై పత్రికల్లో వచ్చిన కథనాలు, స్థానికుల నుంచి సేకరించిన అభిప్రాయాల మేరకు నివేదిక రూపొందించి డీఎంహెచ్‌వోకు సమర్పించనున్నట్టు డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ విలేకరులకు తెలిపారు.

# వేంకటేశ్వరుడిని దర్శించుకున్న సినీరచయిత రావి కొండలరావు



ఆలయకమిటీ సభ్యులతో సినీరచయిత కొండలరావు

**ఎర్రుపాలెం, జనవరి 3:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని ప్రముఖ సినీరచయిత, సినీనటుడు రావి కొండలరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంభు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శించుకోవటం ఎంతో తృప్తిగావుందని పేర్కొన్నారు. అనంతరం కొండలరావును ఆలయ ఈవో ఏవీ.రమణమూర్తి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉప్పల శివరాంప్రసాద్, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగిఉన్న డీసీఎంను ఢీకొట్టిన టిప్పర్

## ముగ్గురు ఏపీ వాసుల మృతి, ఆరుగురికి తీవ్రగాయాలు ● మొండికుంట వద్ద ఘటన





మృతులు శివరాత్రి గోపయ్య, తోడేటి భాగ్యారావు, కనకారావు,



సంఘటనా స్థలంలో ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న సీఐ నరేందర్

**అశ్వాపురం, జనవరి 3:** భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట కట్టుకాలువ వద్ద బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, ఆరుగురు తీవ్రగాయాలపాల య్యా రు. భాధితులంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం, గుంటూరు ప్రాంతానికి చెందిన పైపులైను పనుల కూలీలు. వివరాలిలా ఉన్నాయి. పశ్చి మగోదావరి జిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన కూలీలు కొద్దిరోజులుగా మండలంలో బీఎస్ ఎన్ఎల్ పైపులైను పనులు నిర్వహిస్తున్నా రు. ఈనేపథ్యంలో బుధవారం తెల్లవారు జామున గుంటూరునుంచి డీసీఎంవ్యాన్‌లో వచ్చిన బీఎస్ఎన్ఎల్ బండిల్‌ను దించేందుకు వెళ్లారు. మణుగూరు-కొత్తగూడెం జాతీయ రహదారి పక్కన వ్యాన్ నుంచి బండిల్ దించుతుండగా, మణుగూరు నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న టిప్పర్ వెనుక నుంచి డీసీఎంను ఢీ కొట్టడంతో కొవ్వూరుకు చెందినకూలీ శివరాత్రి గోపయ్య(45),గుంటూరుకు చెందిన వ్యాన్ డ్రైవర్ తోడేటి భాగ్యారావు(25) అక్కడికక్కడే మృతి చెందగా జంగారెడ్డిగూడేనికి చెందిన మరో కూలి సన్యాసిపేట కనకారావు (46) భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటనలో జంగారెడ్డిగూడేనికి చెందిన కూలీలు శివరాత్రి రామచంద్రయ్య, శ్రీనివాస్, తురకా వెంకన్న, ఒల్లెపు భద్రాజి, సంపంగి వెంకటేష్, బెజవాడరాజు కాళ్లు, చేతులు విరిగి తీవ్రగాయాలపాలయ్యారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న అశ్వాపురం సీఐ అల్లం నరేందర్, ఎస్ఐలు రవీందర్, రాంజీ సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. మణుగూరుకు చెందిన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం తరలించారు. మృతుల బం ధువు వీరస్వామి ఫిర్యాదు మేరకు మణుగూరు డీఎస్పీ సాయిబాబా పర్యవేక్షణలో సీఐ నరేందర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి కారణమైన టిప్పర్



టిప్పర్ ఢీకొనడంతో రోడ్డు పక్కకు పోయిన డీసీఎం

## వేకువజామునే..
# కబళించిన మృత్యువు

### పొట్టకూటికోసం వచ్చి కానరాని లోకాలకు ● జంగారెడ్డిగూడెం వాసుల్లో విషాదం

**అశ్వాపురం, డిసెంబర్ 03:** వారంతా పొట్టకూటి కోసం పక్క రాష్ట్రం నుంచి పిల్లా పాపలతో వలసవచ్చి మట్టిపనులు చేసుకుంటున్నారు. తెల్లవారుజామున కూడా ఇంట్లో తాము పనికివెళ్లి వెంటనే వస్తామని భార్య బిడ్డలతో చెప్పి వెళ్లిన గంటలోనే వారిని మృత్యువు కబళించింది. దీంతో వారి కుటుంబాల్లో విషాదం నింపింది. తెల్లవారుతుండగానే టిప్పర్ రూపంలో మృత్యువు వారిని వెంటాడింది. ఇది పొట్టకూటి కోసం జంగారెడ్డిగూడెంనుంచివచ్చి మండల పరిధిలోని మొండికుంటవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందినవారి వ్యధ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం, కొవ్వూరు గుంటూరు ప్రాంతాలనుంచి కూలీలు బీఎస్ఎన్ఎల్ ఫైప్‌లైన్ పనులు చేసేందుకు అశ్వాపురం, మణుగూరు మండలాల్లో గత నెల రోజుల నుండి నివాసం ఉంటున్నారు. మండల పరిధిలో నెల్లిపాకబంజరవద్ద మకాం ఉంటున్న శివరాత్రి గోపయ్య(45), సన్యాసిపేట కనకారావు(46)లు బుధవారం తెల్లవారుజామున కాంట్రాక్టర్ పిలవడంతో గుంటూరునుండి వచ్చిన బీఎస్ఎన్ఎల్ పైపు బండిళ్ళు దింపేందుకు వెళ్లగా అకాలమృత్యువు వారిని కాటేసింది. గోపయ్య, కనకారావుల కుటుంబాలు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. సొంత ఊరిలో సెంటుభూమి లేకపోవడంతో మట్టి పనిని నమ్ముకొని జీవిస్తున్నారు. వారికి భార్య, ఇద్దరేసి పిల్లలున్నారు. వీరి కష్టం పైనే ఆ కుటుంబాలు జీవిస్తున్నాయి. వారు మృత్యువాత పడటంతో సంఘటనా స్థలంలో బంధువుల రోధనలు మిన్నంటాయి. ఊరుకాని ఊరు వచ్చి మమ్మల్ని విడిచి కానిరాని లోకాలకు వెళ్లారంటూ బంధువులు రోధించిన తీరు పలువురిని కంటి తడి పెట్టించింది. మరో వైపు కాళ్ళ, చేతులు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను చూసి బంధువులు బోరున విలపించారు. తమవారికి ఏంజరిగిందో తెలియక వారు మకాం ఉంటున్న ప్రాంతాల్లో చిన్నారులు బేల చూపులతో చూడటం పలువురిని కలచివేసింది. మరో మృతుడు గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం యలమందల గ్రామానికి చెందిన భాగ్యారావు డీసీఎం డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.



రోదిస్తున్న కుటుంబసభ్యులు



నెల్లిపాక వద్ద కూలీల మకాం, తమ వారి కోసం ఎదురుచూస్తున్న పిల్లలు

# రూ.30వేల గుట్కాల పట్టివేత



పట్టుకున్న గట్కాలను చూపిస్తున్న సీఐ, ఎస్ఐ

**కారేపల్లి, జనవరి 3:** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో బుధవారం రూ.30 వేల విలువ గల నిషేధిత గుట్కాలు, అంబర్‌ప్యాకెట్లను ఎస్ఐ అన్నెం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలోపట్టుకున్నారు. ఈసందర్భంగా పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సాంబరాజు వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని గిద్దవారిగూడెం స్టేజి వద్ద ఎస్ఐతో పాటు సిబ్బంది వాహనాలు తనిఖీ చే సే క్రమంలో మండలంలోని బాగ్యనగర్ తండాకు చెందిన హతీరాం అనే వ్యక్తి ఖమ్మం నుంచి కారేపల్లికి తన ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. పోలీసులు హతీరాం బండిని అపాలని కోరినా అపకుండా వెళుతుండటంతో అనుమానం వచ్చిన ఎస్ఐ, సిబ్బంది వెంబడించి కారేపల్లి మండల కార్యాలయల వద్ద పట్టుకుని అతని వద్దఉన్న గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గుట్కాల విలువ రూ.30 వేల వరుకు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శశిదర్, సిబ్బంది హరి, నాగేశ్వరరావు, పాపారావు, మంగీలాల్, రాజేష్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**ఖమ్మం క్రైం జనవరి 3:** ఖమ్మం జిల్లా ఖమ్మం నగరం నెహ్రూనగర్ ప్రాంతంలో బుధవారం ఒక గుర్తుతెలియని మృత దేహం వెలుగు చూసింది. దాదాపు నలభై ఏళ్లున్న వ్యక్తి మృత దేహం ఖాళీ ప్రదేశంలో పడి ఉండటంతో గమనించిన స్థానికులు టూటౌన్ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు మృత దేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

మృతుడు యాచకుడై ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రియుడి ఇంటి ఎదుట
# యువతి ఆందోళన

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైలారంలో ఘటన

**ఆళ్లపల్లి, జనవరి 3:** ప్రేమించి పెళ్లికి నిరాకరించిన ప్రియుడి ఇంటి ఎదుట యువతి ధర్నా చేసిన ఘటన భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మైలారం గ్రామంలో బుధవారం జరిగింది. మైలారం గ్రామానికి చెందిన ఎర్రం సమ్మక్కను, అదే గ్రా మానికి చెందిన గొగ్గల రాజబాబు ప్రేమిం చాడు. ఏడేళ్లుగా వీరు ప్రేమించుకుంటుండగా ఏడాది క్రితం పెళ్లి విషయం తెరపైకి వచ్చింది. ఇరు కుటుంబాలు అంగీకరించకపోవడంతో వారి మధ్య వివాదం ఏర్పడింది. దీంతో పోలీసులు ఇరు కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చి.. వివాహం చేయాలని సూచించారు. ఈ క్రమంలో తనకు ఓ ఏడాది గడువు కావాలని రాజబాబు కోరాడు. అందుకు సమ్మక్క కుటుంబసభ్యులు కూడా అంగీకారం తెలిపారు. గడువు పూర్తయిన నేపథ్యంలో డిసెంబరు 27న రిజిస్టర్ మ్యారేజ్ చేయాలని నిర్ణయించారు. కానీ రాజబాబు సాకులు చూపి పెళ్లి చేసుకోకుండా తప్పించుకుంటుండడంతో సమ్మక్క కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. అయినా ఫలితం లేకపోవడంతో బుధవారం వివిద పార్టీల నాయకులు, ఆళ్లపల్లి సర్పంచ్ గొగ్గల కృష్ణయ్య ఆధ్వర్యంలో సమ్మక్క... రాజబాబు ఇంటి వద్ద ఆందోళనకు దిగింది. ఈ సందర్భంగా బాధితులురాలు తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది.

# జిల్లాలో రవాణా వ్యవస్థను పటిష్ఠం చేస్తా

- పారదర్శకంగా లైసెన్సుల జారీ
- ఖమ్మం ఇన్‌చార్జ్ డీటీవోగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌నాయక్

**ఖమ్మం కమాన్‌బజార్, జనవరి 3:** పెరుగుతున్న ట్రాఫిక్‌పై అవగాహన లేని డ్రైవరు, సక్రమంగాలేని రహదారులు, పాడైపోయిన వాహనాలు.. వీటన్నింటి దృష్ట్యా రోడ్లుభద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తానని ఖమ్మం ఇన్‌చార్జ్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్(డీటీవో) బి.శంకర్‌నాయక్ తెలిపారు. వైరాలో సీనియర్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నర్విహిస్తున్న శంకర్‌నాయక్‌ను ఖమ్మం ఇన్‌చార్జ్ డీటీవోగా నియమిస్తూ రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ మూడురోజుల క్రితం ఉత్తర్వులు జారీచేసిన విషయం విదితమే. కాగా ఆయన బుధవారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌నాయక్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా ఖమ్మంతోపాటు ఉమ్మడి ఏపీలోని పలు జిల్లాలో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టిసారిస్తాన్నారు.

# మేడారం జాతరకు నిధులు కేటాయించండి

- కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజాప్రతినిధుల లేఖ

**ఖమ్మంటౌన్, జనవరి 3:** సమ్మక్క, సారలమ్మ జాతరకు నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్రదేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు ఖమ్మం మహబాద్ ఎంపీలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతారాంనాయక్‌లు బుధవారం కేంద్ర ప్రభుత్వానికి లేఖరాశారు. జయశంకర్ జిల్లా తాడ్వాయి మండలంలో గల సమ్మక్క, సారలమ్మ జాతర ప్రాధాన్యతను లేఖలో వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఈసారి జాతరకు రూ.80కోట్ల నిధుల విడుదల చేసిందని, అయితే కోట్ల సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున కేంద్రం మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు.

# పెరల్స్ ఖాతాదారులకు త్వరలో చెల్లింపులు

**ఖమ్మంటౌన్, జనవరి 3:** పెరల్స్ ఖాతాదారలకు త్వరలో చెల్లింపులు జరుగుతాయని పీఏసీఎల్ ఇన్వెస్టర్స్‌వల్ఫేర్ అసోసియేషన రాష్ట్ర కార్యదర్శి పి.వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సెబీ ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. చెల్లింపుల్లో భాగంగా రూ.2500లోపు రావల్సిన ఖాతాదారులు తమ వివరాలు సెబీ ఏర్పాటు చేసిన www.sebi-commite.psclrefund.comవెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 28వతేదీలోపు నమోదుచేసు కోవాలని కోరారు.

# దినఫలాలు

**అదృష్టసంఖ్యలు : 3, 7, 4**

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

**మిథునరాశి: (మే21-జూన్21):** చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

**సింహరాశి: (జూలై24-ఆగస్టు23):** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

**కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23):** దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

**మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20):** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

**-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ**

# ఆలయ సమాచారం..



## ● భద్రాచలం రామయ్య

| కాటేజీ/సదనం | మొత్తం | ఖాళీలు |
|---|---|---|
| కాటేజీలు | 26 | 18 |
| వందగదుల సదనం | 62 | 45 |
| శ్రీరామ సదనం | 18 | 13 |
| టీటీడీ సదనం | 26 | 17 |
| సౌమిత్రి సదనం | 30 | 11 |

*తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.*

**సంప్రదించండి..**
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

**నిత్య సేవలు ఇలా..**

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేదబోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

**ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20**



## ● జమలాపురం వెంకన్న

| కాటేజీ/సదనం | మొత్తం | ఖాళీలు |
|---|---|---|
| టీటీడీ సత్రం | 12 | 00 |
| సీహెచ్‌ఎన్‌ఎన్ | 10 | 08 |

**నిత్య పూజలు**

- *తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.*
- *5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.*
- *6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.*
- *ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.*
- *7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.*
- *10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.*
- *సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.*

*సంప్రదించాల్సిన నెం: 08749-279855 ● ఈవో రమణమూర్తి: 9491000705 ● ప్రధానార్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 9989507300*

# చింతపల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

## ఎఫ్‌డీవో ప్రకాషరావు

**ఖమ్మంరూరల్ జనవరి3:** ఖమ్మం జిల్లా రూరల్ మండలంలోని చింతపల్లిని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఎఫ్‌డీవో ప్రకాషరావు అన్నారు. హైదరాబాదు నగరంలోని జూలపల్లికి చెందిన అటవీ శిక్షణ అధికారులు 26మందితో 15రోజుల విహారయాత్రలో భాగంగా బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతు సైబీరియా కొంగలు ప్రతీఏడాది రావడం సంతోషకరమన్నారు. కొంగలు ఆహారం కోసం వైరా, పాలేరు చెరువులకు వెళుతున్నాయని, చుట్టుపక్కల గ్రామాల్లో కూడా చెరువులు నింపి , వాటికి ఆహారాన్ని అందేలా చూడాలని గ్రామస్థులు కోరారు. కోతుల సమస్యనూ నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కూసుమంచి రేంజ్ ఆఫీసర్ కవిత మాలతి, నాగరాజు, రవికుమార్, సర్పంచ్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు టీటీడీ వేద పండితుల ఆశీర్వచనం



తుమ్మలను ఆశీర్వదిస్తున్న పండితులు

**దమ్మపేట, జనవరి3:** తిరుమల తిరుపతి దేవస్థాన వేద పండితులు బుధవారం రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆశీర్వచనాలు అందజేశారు. హైద్రాబాద్ సచివాలయంలోని ఆయన కార్యాలయంలో అన్నపురెడ్డిపల్లి శివాలయ ధర్మకర్త మారగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండితులు మంత్రి తుమ్మలను కలిశారు. నూతన సంవత్సరంలో ఆయన ఆరోగ్యంగా ప్రజాసేవచేస్తూ విజయాలు అందుకోవాలని ఆశీర్వదించారు.



[redacted] **పంటల ధరలు** క్వింటాలుకు రూపాయల్లో

| పంట | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|
| పత్తి | 4,200 | 5,050 |
| మిర్చి | 6,300 | 8,821 |
| మిర్చి (తాలు) | 3,000 | 4,500 |
| కందులు | 3,550 | 4,025 |
| మిర్చి ( ఏసీ) | 7,400 | 9,000 |
| పెసలు | 2,500 | 4,000 |
| మినుములు | - | - |
| మొక్కజొన్న | 1,160 | 1,160 |
| వేరుశనగ | 2,800 | 3,800 |

# రామయ్యకు ఘనంగా రాపత్తు సేవ

## పునర్వసు మండపంలో కన్నులపండువగా వేడుక

**భద్రాచలం, జనవరి3:** భద్రాచలంలోని శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం రామయ్యకు రాపత్తు సేవ కన్నులపండువగా జరిగింది. గోదావరి నదీతీరంలోని పునర్వసు మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తొలుత శ్రీసీతారామచంద్రస్వామి వారిని అందంగా అలంకరించి బాజాభజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో ఆలయం నుంచి తిరువీధిసేవతో మండపానికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికసంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. గురువారం శ్రీకృష్ణాలయంలోని శ్రీగోకుల మండపంలో స్వామి వారికి రాపత్తు సేవ నిర్వహించనున్నారు.

### ఘనంగా నిత్య కల్యాణం

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారికి నిత్యకల్యాణ మండపంలో నిత్య కల్యాణం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్యకల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యా హావచనం, కంకణధారణ, యజ్ఞోప వీతధారణ, యోక్త్ర బంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేదాశీర్వచనం నిర్వహించారు.



గోదావరి ఒడ్డున రాపత్తు సేవను తిలకిస్తున్న భక్తులు



రాపత్తు సేవ నిర్వహిస్తున్న దృశ్యం

### పర్ణశాలలో వైభవంగా రాముని కల్యాణం

**దుమ్ముగూడెం:** భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం వారి అనుబంధ ఆలయమైన మండలంలోని పర్ణశాల రామాలయంలో బుధవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. తిరుమంజనం, నూతనవస్త్రాలంకరణ, ఆలయ ప్రదక్షిణ, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, గోత్రధారణల అనంతరం కల్యాణ క్రతువును నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు భార్గవాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



దుమ్ముగూడెంలో సీతారాముల కల్యాణం

# ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

## జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



**ఎస్.మహిపాల్‌రెడ్డి**
సీనియర్ ఫ్యాకల్టీ

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)
2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)
3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్
4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)
5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)
7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)
8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే
9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(చత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)
10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)
11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)
12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)
13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్
14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్
15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్ధే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా
16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%
17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)
18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి
19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్
20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39
21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)
22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం
23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే
24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి
25. **జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగాంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా
26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ
27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54
28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ
29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది
30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు
32. **లైబీరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్
33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5
34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?**
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా
35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు
36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక
37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా
38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) సి | 9) ఎ | 17) బి | 25) డి | 33) డి |
| 2) ఎ | 10) బి | 18) బి | 26) బి | 34) సి |
| 3) సి | 11) డి | 19) ఎ | 27) డి | 35) ఎ |
| 4) బి | 12) బి | 20) బి | 28) బి | 36) బి |
| 5) డి | 13) సి | 21) ఎ | 29) బి | 37) డి |
| 6) డి | 14) బి | 22) డి | 30) ఎ | 38) బి |
| 7) ఎ | 15) ఎ | 23) సి | 31) సి | |
| 8) బి | 16) బి | 24) సి | 32) ఎ | |

### సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**జూనియర్ రీసెర్చ్ ఫెలో:** 15
**విభాగాలు:**ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
**అర్హత:**బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
**వయోపరిమితి:** 28 సంవత్సరాలు మించకూడదు
**ఫెలోషిప్:** రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
**చిరునామా:** The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
**వెబ్‌సైట్:** https://www.drdo.gov.in

### టిఫర్ విఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
**ప్రోగ్రాం:** విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
**కాల వ్యవధి:** 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
**స్టయిపెండ్:** నెలకు రూ.7000
**అర్హత:** ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
**ఎంపిఎ:** అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేది కల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
**చివరి తేదీ:** 2018 ఫిబ్రవరి 28
**వెబ్‌సైట్:** http://www.tifr.res.in

### ఎన్ఐపిజిఆర్


న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
**సీనియర్ రీసెర్చ్ ఫెలో:**01
**అర్హత:** ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
**అనుభవం:**సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
**చివరి తేదీ:** 2018 జనవరి 12
**చిరునామా:** Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
**వెబ్‌సైట్:** http://www.nipgr.res.in/careers

# Describe Darwin's theory of evolution

## Heredity


**1. What is a gene?**

**A.** Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics




**2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.**

**A.** Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



**Example:** The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

**3. What is a sex chromosome?**

**A.** Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

**4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.**

**A.** Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.
Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.
According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.
1.Population remains fairly constant even though all species produce a large number of off springs.
2. This is due to 'competition' or struggle for existence between same and different species.
3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.
4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

**5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.**

**A.** It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

**6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?**



**A.** Variation refers to the differences in the characters or traits among the individuals of a species.
Variations are beneficial to the species because:
1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

**7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.**

**A.** The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:
1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

**8. What are fossils? What do they tell us about the process of evolution?**

**A.** The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.
Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

**9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?**

**A.** Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.
Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.
The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

**10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.**

**A.** Human beings are said to belong to the same species because of the following reasons:
1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.


**11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.**



**A.** Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.
The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

**12. Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?**

**A.** Mechanism of Sex Determination in Human Beings:
- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.




**13. With the help of suitable examples explain natural selection.**

**A.** Let us assume that there exist a group of red beetles in some green bushes.
Due to variation during sexual reproduction one green beetle evolved among them.
This green beetle can pass the colour to its progeny which are green beetles.
Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.
The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.
The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

## 10th Biology

**14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?**

**A.** During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

**15. What evidence do we have for the origin of life from inanimate matter?**

**A.** Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below $100^0$C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

**16. Explain the terms: (i) Speciation (ii) Natural selection**

**A.** (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.
(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

**17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils**

**A.** (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.
(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.
Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.
(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.
Thus, fossils have an importance in deciding evolutionary relationship.
Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

**- G.Sravana Chandra,**
Senior Faculty

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా

**బోనకల్, జనవరి 3:** మందా కృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు చేశారంటూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జి.సుదర్శన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ నాయకులు కోట హనుమంతురావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# సావిత్రీబాయిపూలేకి ఘన నివాళి

### పలువురు ఉపాధ్యాయులకు సన్మానం

**మధిర, జనవరి 3:** సావిత్రీబాయ్ పూలే జయంతి వేడుకలను బుధవారం బీసీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ అపర్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కోట రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలమాలలు వేశారు. సావిత్రీబాయిపూలే స్త్రీవిద్య కోసం, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, సతీసహగమనానికి వ్యతిరేకిస్తూ పోరాడారన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించటమేకాకుండా దేశంలో మొదటి పాఠశాలను 1940లో ప్రారంభించి ప్రథమ మహిళా ఉపాధ్యాయునిగా గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బోనకల్ ప్రిన్సిపాల్ అంజలి, ముసలిమడుగు ప్రిన్సిపాల్ సుశీల పాల్గొన్నారు.

**యూటీఎఫ్ ఆధ్వర్యంలో:** యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయ్‌పూలే జయంతి వేడుకలను స్థానిక బాలికోన్నత పాఠశాలలో వై.పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ.రమాదేవి మాట్లాడుతూ సావిత్రిబాయ్‌పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.ఆంజనేయులు, డాక్టర్ కె.రాంబాబు, ఎం.కస్తూరిబాయి, అనురాధ, అరుణకుమారి, హసీనా, జ్యోతి, సామ్రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, కళావతి, శిరీషావాణి, విజయశ్రీ పాల్గొన్నారు.

**బోనకల్‌లో:** మహిళల అభ్యున్నతికోసం సావిత్రీబాయి పూలే చేసినసేవలు, పోరాటాలు ఆదర్శప్రాయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవిబాబు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరావు అన్నారు. కేజీబీవీ పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి ఎంఈవో ఇందిరాజ్యోతి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించడంతో పాటు శాంతినిలయంలో మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. సీపీఎం కార్యాలయంలో ఆపార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు తిరుపతిరావు, రమాదేవి, మోహన్, నాగేందర్‌రావు, యూటీఎఫ్ నాయకులు వల్లంకొండ రాంబాబు, గుగులోతు రామకృష్ణ, యనమద్ది శ్రీను, పిల్లలమర్రి అప్పారావు, సీపీఎం నాయకులు దొండపాటి నాగేశ్వరావు, మాదినేని రాంచందర్, చింతలచెర్వు కోటేశ్వరావు, పాపినేని రాంనర్సయ్య, గుగులోతు పంతు, కొమ్ము శ్రీను, గండ సైదులు, కొండ పాల్గొన్నారు.




సభలో మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు రమాదేవి, బోనకల్‌లో సావిత్రీబాయికి నివాళి దృశ్యం



బహుమతి అందజేస్తున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు

## సీతారాములకు ఘనంగా కల్యాణం



స్వామివారికి పూజలుచేస్తున్న దృశ్యం

**మధిర, జనవరి 3:** ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మధిరలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో స్వామివారి మాసకల్యాణాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సీతాదేవి, రాములవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రధాన అర్చకులు శ్రీనివాసుల జనార్ధనాచార్యులు, శేషాచార్యులు శాస్త్రోత్తంగా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అలాగే స్వామివారు, అమ్మవార్లకు పుష్పాలంకరణ సేవ కార్యక్రమాన్ని భక్తుల సమక్షంలో వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ధర్నా

**మధిర, జనవరి 3:** ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని తక్షణమే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్‌చేస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మధిర తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించటంలో కేంద్రప్రభుత్వం తాత్సారం వహిస్తున్నదని విమర్శించారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కేసీఆర్ వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ యంగల కనకయ్య, నాయకులు దస్తగిరి, గద్దల వెంకటేశ్వర్లు, స్వామి, రంజాన్, కోటేశ్వరరావు, సునీల్ పాల్గొన్నారు.

## రజకసేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మయ్య



బ్రహ్మయ్య

**బోనకల్, జనవరి 3:** తెలంగాణ రజకసేవా సంఘ ప్రధాన కార్యదర్శిగా గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు బ్రహ్మయ్య నియమితులయ్యారు. ఈసందర్భంగా బుధవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ జిల్లాలో రజక సం ఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనకు పదవి ఇచ్చినందుకుగాను రజకసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరి సత్యనారాయణ, తిరుమలగిరి రాధాకృష్ణ, పాగర్తి సుధాకర్, నిమ్మతూరి రామకృష్ణ, మంకెన కృష్ణ. నరసింహారావు, శ్రీనివాసరావు, దుంపటి తిరుమల, పద్మకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలకు రూ.ఐదువేల సాయం

**ఎర్రుపాలెం, జనవరి 3:** మండల పరిధిలోని సత్యనారాయణపురం పాఠశాలకు కృష్ణాజిల్లా మైలవరానికి చెందిన వెలిమల రాంబాబు జ్ఞాపకార్థం కుమార్తె మౌనిక రూ.ఐదువేలు అందజేశారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మౌనిక రూ.ఐదువేల నగదును హెచ్‌ఎం మద్దిరెడ్డి నాగేశ్వరరెడ్డికి అందించారు. ఈసందర్భంగా దాత మాట్లాడుతూ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ఈవితరణ చేసినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈవో వై.ప్రభాకర్, హెచ్‌ఎం నాగేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సౌజన్య, సర్పంచ్ పిట్టల శివయ్య, గ్రామస్తులు వెంకటరెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

## 15వ వార్డులో బోరు ఏర్పాటు



బోరును ప్రారంభిస్తున్న దాత

**మధిర, జనవరి 3:** మధిర పట్టణంలోని 15వవార్డు పుల్లఖండం వారి వీధిలో దాతల సహకారంతో బుధవారం తాగునీటి బోరు ఏర్పాటుచేశారు. వార్డు కౌన్సిలర్ ములకలపల్లి వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో దాత మిలీనియం టాలెంట్ స్కూల్ డైరక్టర్ కొలగాని శ్రీనివాసరావు బోరు నిర్మాణానికి అవసరమైన ఆర్థికసహాయాన్ని అందజేశారు. బోరు నిర్మాణ పనులను కౌన్సిలర్ వినయ్ ప్రారంభించారు. ఈసందర్భంగా బోరును మంజూరుచేసిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

**మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'**

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చే రువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

| | |
|---|---|
| మధిర | 9985411342 |
| మధిర టౌన్ | 9491890567 |
| మధిర రూరల్ | 9963852263 |
| బోనకల్ | 9701255161 |
| ఎర్రుపాలెం | 9618415904 |
| వైరా | 9866316711 |
| చింతకాని | 9492104828 |
| ముదిగొండ | 9866492332 |

## సినిమాలు

**మధిర**

| | |
|---|---|
| • శాంతి | ఎంసీఏ |
| • శ్రీలక్ష్మీ శ్రీనివాస | 2 కంట్రీస్ |
| • వాసవి | ............ |

## వివేకానందుడి స్ఫూర్తితో పయనించాలి

• సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్



బహుమతి అందజేస్తున్న ప్రసాద్

**బోనకల్, జనవరి 3:** వివేకానందుడి స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువజన దినోత్సవాల సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలలో విజేతలకు బుధవారం బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జీవిం చిన కొద్దికాలంలోనే వివేకానందుడు దేశఖ్యాతిని ప్రపంచానికి చాటారన్నారు.. దేశగొప్పతనం గురించి తెలుసుకోవాలంటే ముందుగా వివేకానందుడి జీవిత చరిత్ర చదివితే సరిపోతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవిబాబు, అధ్యాపకులు తిరుపతిరావు, నాగేందర్, మోహన్, ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, సునీల్, గోపి, నాగరాజు, ఆశోక్, దిలీప్, సాయిప్రియ పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ పదవి పట్ల హర్షం

**మధిర, జనవరి 3:** రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కేసీఆర్ నియమించటంపట్ల తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ బి.బాబూరావు హర్షం వ్యక్తంచేశారు. స్థానిక ఎన్నెస్పీ విశ్రాంతి భవనంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎస్టీసెల్ అధ్యక్షుడు జి.కృష్ణనాయక్, టీఆర్ఎస్‌యూత్ నాయకుడు దినకర్‌బాబు పాల్గొన్నారు.

## 'స్టాటర్లను స్వచ్ఛందంగా తొలగించాలి'



ఆటో స్టాటర్లను తొలగిస్తున్న ఏవో అనిల్‌కుమార్

**చింతకాని, జనవరి 3:** ప్రభుత్వం 24గంటల కరెంట్‌ను సరఫరాచేస్తున్న సందర్భంగా రైతులు తమ పొలాల్లో ఆటో స్టాటర్లను స్వచ్ఛందంగా తొలగించాలని మండల వ్యవసాయ అధికారి కాసర అనిల్‌కుమార్ రైతులను కోరారు. మండలకేంద్రంలోని చింతకానిలో బుధవారం మండల రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి ఆటో స్టాటర్ల కనెక్షన్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ మండల కోఆర్డీనేటర్ కిలారు మనోహర్‌బాబు,టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య,రైతు కమిటీ సభ్యులు నూతలపాటి వెంకటేశ్వరావు,కోలేటి సూర్యప్రకాష్‌రావు,నారపోగు వెంకటేశ్వర్లు,షాబీర్ పటాన్‌ఖాన్,రత్నకర్,వెంకటేశ్వర్లు, కృష్ణయ్య,ఏఈవో రాము తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్‌అసిస్టెంట్‌పై చర్యలకు డిమాండ్

### గ్రామసభ అడ్డగింత



నాగులవంచలో గ్రామసభను ఆడ్డుకున్న దృశ్యం

**చింతకాని, డిసెంబర్ 3:** మండలపరిధిలోని నాగులవంచ గ్రామంలో మరుగదొడ్ల బిల్లులు మంజూరుచేయాలని డిమాండ్ చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు బుధవారం గ్రామసభను అడ్డుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా బాధితులు మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకొని బిల్లుల కోసం వెళితే ఫీల్డ్‌అసిస్టెంట్ ఒకొక్క మరుగదొడ్డి బిల్లు మంజూరుకు రూ.500 నుంచి 1000 వరకు వసూలు చేస్తున్నట్టు ఆరోపించారు. ఎంపీటీసీ సభ్యురాలు పాము మరియమ్మ ఫీల్డ్‌అసిస్టెంట్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫీల్డ్‌అసిస్టెంట్‌పై చర్యలు తీసుకునేవరకు గ్రామసభలను నిర్వహించవద్దని అడ్డుకున్నారు. పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు గ్రామస్థులకు నచ్చజెప్పి ఫీల్డ్‌అసిస్టెంట్‌పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని చెప్పడంతో గ్రామస్థులు శాంతించారు. అనంతరం సభ సజావుగా సాగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ గ్రామస్తులు వంకాయలపాటి సత్యనారాయణ, పాము ఏసు తదితరులు పాల్గొన్నారు.

## 'వ్యవసాయ మార్కెట్లలో దోపిడీని అరికట్టాలి'

వైరా, జనవరి 3: వ్యవసాయ మార్కెట్‌యార్డుల్లో జరుగుతున్న అక్రమదోపిడీని అరికట్టాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకుడు కంకణాల అర్జున్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం వైరాలో జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ మాయాజాలంతో రైతులు బలవుతున్నారని ఏపంట పండించినా ఎంతకష్టపడినా తగిన ఫలితం రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు రైతుల పట్ల సానుకూల వైఖరి అవలంబించకపోవడం వల్ల రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు.

# వేబ్రిడ్జిలపై కొరవడిన నిఘా

ఆంధ్రజ్యోతి పరిశీలన

వైరా, జనవరి 3: జిల్లాలో వేబ్రిడ్జిల నిర్వహణపై తూనికలు, కొలతలశాఖ పర్యవేక్షణ, తనిఖీలు జరగటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తమకు ఫిర్యాదులొస్తేగానీ మిగిలిన సందర్భాల్లో వాటిపై నిమాకరువైందనే ఆరోపణ లున్నాయి. ఈ కారణంగా కొంతమంది అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి. ఇటీవల వైరా ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలోని రేషన్‌డీలర్లు ఫిర్యాదు చేసేవరకు సంబంధిత అధికారులు వైరామార్కెట్ కమిటీ వేబ్రిడ్జి తూకాల్లో జరుగుతున్న అక్రమాలు, మోసాల గురించి పట్టించుకోలేదు. స్వయంగా జిల్లాపౌరసరఫరాలశాఖ అధికారి సంధ్యారాణి స్వయంగా స్పందించారు. తూనికలు, కొలతల అధికారి రవీందర్ ఇక్కడ వేబ్రిడ్జిని తనిఖీ చేయటంతో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఎలాంటి సమాచారం, అనుమతి లేకుండా మార్కెట్‌కమిటీ వారు మరమ్మతులు చేయించటం, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ (ఎస్‌డబ్ల్యూసీ) దాన్ని వినియోగించుకోవడం జరిగింది. మొత్తానికి రేషన్ డీలర్లకు సరఫరా చేస్తున్న బియ్యంలో అక్రమాలు జరిగినట్లు వేబ్రిడ్జి తనిఖీలో బయటపడింది. దాంతో వేబ్రిడ్జిని సీజ్‌చేశారు. అయితే ఈఅక్రమార్కులెవరో తేల్చి చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమున్న ప్రస్తుత పరిస్థితుల్లో కూడా గతంలో మాదిరిగానే అక్రమార్కులు యథేచ్ఛగా బరితెగిస్తున్నారనే విమర్శలున్నాయి.



వైరా ఏఎంసీలో సీజ్‌చేసిన వేబ్రిడ్జి

## సంక్షిప్తంగా..

### భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

వైరా, జనవరి 3: వైరా సుందరయ్యనగర్ షిర్డీసాయి బాబా మందిరం దత్తసాయి కల్యాణ మండపంలో అయ్యప్ప స్వాముల పడిపూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. దత్తసాయి అయ్యప్పపీఠం నిర్వాహకులు ఓర్సు వెంకటి గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములు భక్తిపాటలతో పరవశించారు.

### కొడుకు కొట్టాడని తల్లి ఫిర్యాదు

కొణిజర్ల, జనవరి 3: మండలంలోని పల్లిపాడుకు చెందిన దామా రామతులశమ్మ కొడుకు కొట్టాడని బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఏఎస్ఐ జగన్మోహన్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం రామతులశమ్మను కుమారుడైన శ్రీను కొట్టాడని ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

### 'ఈ-పోస్'ను పరిశీలించిన తహసీల్దార్

కారేపల్లి జనవరి 3: మండలంలో ఈ-పోస్ విధానాన్ని బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. కారేపల్లిలోని రేషన్ షాపు1లో అమర్చిన మిషన్‌ను ఆయన ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. రేషన్ దుకాణల్లో అక్రమాలు జరగకుండా ప్రభుత్వం ఈ-పోస్ మిషన్లు పంపిణీ చేసిందన్నారు.

### క్యాన్సర్ బాధితుడికి ఆర్థికసాయం

ఏన్కూరు, జనవరి 3: మండల పరిధిలోని కోదండరాంపురం తండాలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న హతిరామ్ అనే వ్యక్తికి బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగరాజు రూ.రెండువేల ఆర్థికసహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పుల్లారావు, సిబ్బంది పాల్గొన్నారు.

### 'మార్కెట్లలో దోపిడీని అరికట్టాలి'

వైరా, జనవరి 3: వ్యవసాయ మార్కెట్‌యార్డుల్లో జరుగుతున్న అక్రమ దోపిడీని అరికట్టాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకుడు కంకణాల అర్జున్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం వైరాలో జరిగిన ఆసంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ మాయాజాలంతో రైతులు బలవుతున్నారని ఏపంట పండించినా ఎంతకష్టపడినా తగిన ఫలితం రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.

### 'మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలి'

కారేపల్లి, జనవరి 3: మండలంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం తక్షణమే బిల్లులు చెల్లించాలని టీడీపీ నాయకులు బుధవారం ఎంపీడీవో శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కోమట్లగూడెం పంచాయతీ మూత్యాలగూడెంలో గతేడాది మరుగుదొడ్లు నిర్మించుకున్నవారికి ఇప్పటికీ బిల్లులు చెల్లించలేదని ఫిర్యాదు చేశారు.

### ట్రైకార్ లబ్ధిదారులకు అవగాహన సదస్సు

కారేపల్లి జనవరి 3: ట్రైకార్ లబ్ధిదారులకు బుధవారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో రెండు రోజులపాటు జరగనున్న అవగాహన సదస్సును ఎంపీపీ బాణోత్ పద్మావతి ప్రారంభించారు. ఇటీవల అధికారులు లాటరీ పద్ధతిలో ఎంపికలు చేశారు. ఎంపికైనవారికి అవగాహన కల్పించారు.

## తెలంగాణలో విద్యకు మంచి భవిష్యత్

### ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే మదన్‌లాల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

కొణిజర్ల, జనవరి 3: భవిష్యత్తులో తెలంగాణలో విద్యావ్యవస్థకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే మదన్‌లాల్ అన్నారు. బుధవారం కొణిజర్లలో టీఎస్ ఎస్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందించాలని కోరారు. అనంతరం జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయులు అబ్రహం, సైదా, వెంకటేశ్వర్‌రావు, నాగమణిలను ఎమ్మెల్యే, ఎస్‌టీయూ రాష్ట్ర బాధ్యులు సామినేని సురేష్‌బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ ముజాఫర్, సూర్యనారాయణ, తహసీల్దార్ శైలజ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరి శేషయ్య, సద్దాబాబు, ఆత్మచైర్మన్ బోడపోతుల బాబు, సీపీఐ నాయకులు యద్రాబాబు తదితరులు పాల్గొన్నారు.

**యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ**

వైరా, జనవరి 3: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్‌లను మండల వనరుల కేంద్రంలో వైరా ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు ఏ.సుధాకర్, టి.హనుమంతరావు, ఎం.నర్సింహులు, సీహెచ్.వీరస్వామి, జి.రామకృష్ణ, కె.యోహాన్, సీహెచ్.శ్రీనివాసరావు, ఎం.రామనర్సింహారావు, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యపై బీజేవైఎం ధర్నా





ధర్నాచేస్తున్న బీజేవైఎం నాయకులు

వైరా, జనవరి 3: బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యపై బుధవారం వైరా రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆ సంఘం మండలకమిటీ అధ్యక్షుడు బోడేపూడి శేఖర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నకిరికంటి వీరభద్రం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి మూడుసంవత్సరాలైనా ఇంతవరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మేల్కొని ఉద్యోగాలను ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు కల్పించాలని లేనట్లయితే మండల, జిల్లాస్థాయిల్లో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ కోట రవికుమార్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం రామకృష్ణారెడ్డి, నాయకులు మట్టా దుర్గాప్రసాద్‌రెడ్డి, మేకల నాగేందర్, నేలవల్లి రామారావు, పి.జనార్దన్, లగడపాటి మధు, కమతం సురేష్, ఇందూరి మహేష్, భైరం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయిపూలే రాష్ట్రస్థాయి అవార్డుకు కొణిజర్ల పీడీ ఎంపిక

కొణిజర్ల, జనవరి3: సావిత్రిబాయిపూలే ప్రజా సంక్షేమసంఘం వారు కొణిజర్ల పీడీ దొండ పాటి శ్రీనివాస్‌కు హన్మకొండలో జరిగిన కార్యక్రమంలో బుధవారం తమ సంఘం తరుపున రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును ప్రదానం చేశారు. ఉపాధ్యాయ వృత్తితో పాటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం వలన తనకు ఈఅవార్డు అందజేశారని పీడీ పేర్కొన్నారు.



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# చిరస్మరణీయురాలు సావిత్రీబాయి

### నేటి మహిళలకు ఆమె ఆదర్శం

### ఘన నివాళులర్పించిన నేతలు, ఉపాధ్యాయ సంఘాలు

**తొలిమహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రీబాయిపూలే అందించిన సేవలు చిరస్మరణీయం.. నేటి మహిళలకు ఆమె ఆదర్శనీయం అని పలువురు కొనియాడారు.. జయంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులర్పించారు..**

వైరా/కొణిజర్ల/కారేపల్లి/ఏన్కూరు, జనవరి 3: వైరాలో బుధవారం సావిత్రిబాయ్‌పూలే 186వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాంతినగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జైభీమ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.

**ఠాగూర్ విద్యాలయంలో....**

వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ సం క్రాంతి రవికుమార్, డైరెక్టర్లు సునీత, సంయోగిత, ఎన్ఎస్ ఎస్ పీవో లింగారావు తదితరులు సావిత్రిబాయ్‌పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

**మధు విద్యాలయంలో....**

మధు విద్యాలయంలో సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చైతన్య విద్యాసంస్థల కార్యదర్శి మల్లెంపాటి వీరభద్రరావు, ఉపాధ్యక్షుడు మల్లెంపాటి ప్రసాద్, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, కోశాధికారి మల్లెంపాటి నర్మద, ఇన్‌చార్జి అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శాంతినగర్ పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఎంఈవో

వైరా శాంతినగర్ దళితవాడలో జరిగిన కార్యక్రమంలో టీమాస్ రాష్ట్ర నాయకుడు సున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సావిత్రిబాయ్ జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు.

కొణిజర్లలో బీఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రిబాయికి ఘనంగా నివాళులర్పించారు. వైరా నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్, చేకూరి చైతన్య, బానోతు రమేష్, వంశీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




మేకలతండా ఆశ్రమ పాఠశాలలో..

కారేపల్లిలో కస్తూర్బాగాంధీ పాఠశాలలో టీ-మాస్ ఫోరం ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, నరేందర్ తదితరులు నివాళులర్పించారు. మేకల తండా ఆశ్రమ పాఠశాలలో ఆటలపోటీలు నిర్వహించారు. ఏన్కూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో పాల్గొన్నారు.

# కంది రంది తీరేనా?

- గత ఏడాది నష్టాలు మిగుల్చుకున్న కందిరైతులు
- ఈ ఏడు ఇంకా చేతికి రాని పంట..
- నెలాఖరుతో ముగుస్తున్న కొనుగోలు కేంద్రం
- ఫిబ్రవరి తరువాతే పంట చేతికొచ్చే అవకాశం
- దళారుల నుంచి కాపాడాలని వేడుకోలు



**ఖమ్మంస్పోర్ట్స్, జనవరి 3:** గత ఏడాది మిర్చి రైతులతోపాటు తీవ్రంగా నష్టపోయిన వారిలో కంది రైతులు కూడా ఉన్నారు. మార్కెట్ మాయలో 'కంది'కి మద్దతు ధర లభించలేదు. ఈ నేపథ్యంలో ఈ ఏడాదైనా గిట్టుబాటు కలుగుతుందా అని ఆశతో ఎదురుచూస్తున్నారు. 2014-15లో ప్రభుత్వ మద్దతు ధరకంటే ఎక్కువ ధరపలకడంతో గతేడాది జిల్లా రైతులు భారీగా కంది సాగుచేశారు. దిగుబడి కూడా ఆశించిన స్థాయిలో రావడంతో ఫలితం దక్కుతుందని రైతులు సంబరపడ్డారు. కానీ వారి సంబరం ఎక్కువకాలం నిలవలేదు. మార్కెట్‌కు పంట అమ్ముకోవడానికి వస్తే క్వింటా కందులు రూ.2వేలు నుంచి 3వేల వరకు మాత్రమే ధర పలకడంతో వారి ఆశలు అడియాసలయ్యాయి.

గతంలో బహిరంగ మార్కెట్‌లలో కందిపప్పు కిలో రూ.150నుంచి 200వరకు ధర పలికినా మార్కెట్లలో ధరఅమాంతం పతనమవడంతో కంది రైతులు డీలాపడ్డారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తే కందిరైతులకు గిట్టుబాటుధర లభించినట్లేనని రైతుసంఘం నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

### మద్దతు ధరపై రైతుల ఆశలు

గతేడాది అపరాలు సాగుపెంచాలని ప్రభుత్వం వ్యవసాయాధికారులకు ఆదేశాలు జారీచేసింది. దాంతో తమ పంటలకు మద్దతు ధర లభిస్తుందని రైతులు ఆశపడ్డారు. కానీ క్వింటాల్ 2వేలనుంచి 3వేల వరకు కొనుగోలు చేయడంతో డీలా చెందారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాదైనా మద్దతుధర రూ.5,450లు దక్కుతుందా.. అనే ఆశతో కొనుగోలు కేంద్రం వైపు చూస్తున్నారు.

### కొనుగోలు కేంద్రం గడువు పెంచేనా?

కేంద్రప్రభుత్వం కందులను నాఫెడ్ ద్వారా మార్క్‌ఫెడ్, హకా తదితర నోడల్ ఏజెన్సీలకు డిసెంబర్1 నుంచి జనవరి 31వరకు మాత్రమే కొనుగోలుకు అవకాశం ఇవ్వడంతో కంది రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలు కంది పంట రైతు చేతికి వచ్చేదే ఫిబ్రవరి తర్వాత.. కానీ కొనుగోలు కేంద్రానికి జనవరి నెలాఖరు వరకే అనుమతివ్వడంతో తమకు ఎలాంటి ఉపయోగం ఉండదని రైతులు పేర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో మార్చి 31వరకు కొనుగోలు కేంద్రం ద్వారా కందులు సేకరించాలని రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ మంత్రి హరీష్‌రావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. కొనుగోలు కేంద్రం గడువు పెంచితేతప్ప రైతులు తమ కందులకు మద్దతు ధర పొందలేరని పలువురు రైతుసంఘం నేతలు పేర్కొంటున్నారు.

**దళారీల దరిచేరకుండా చూడాలి**
**- నాగండ్ల వెంకయ్య, గాంధీనగర్, కారేపల్లి మండలం**



కంది రైతులు దళారుల భారిన పడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే కందులను కొనాలి. ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరకే కొనుగోలు చేయడం వల్ల రైతుకు నష్టం కలుగుతోంది.

**తేమశాతంతో సంబంధంలేకుండా కొనాలి**
**- డి.వెంకన్న, గోళ్లపాడు, ఖమ్మంరూరల్ మండలం**



కందుల కొనుగోలు కేంద్రంలో తేమశాతం పేరుతో కొర్రీలు పెడుతున్నారు. పంటను తమ చేలల్లోనుంచి సేకరించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తీరా మార్కెట్‌కు వస్తే తేమ పేరుతో కొనకపోతే రైతుల పరిస్థితి దారుణంగా ఉంటోంది.

**కందికి మద్దతు ధర పెంచాలి**
**- ఎస్.శ్రీనివాస్, మన్నెగూడెం, కొరివి మండలం**



కందులకు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ.5,450 మద్దతు ధర రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదు. కనీసం క్వింటా రూ.7వేలకు కొనుగోలు చేస్తే రైతుకు లాభం కలుగుతుంది. ప్రస్తుతం మద్దతు ధరతో పెట్టుబడులు రావడంలేదు.

**కొనుగోలు గడవు పెంచాలి**
**- సత్యనారాయణరెడ్డి, మాదాపురం, ముదిగొండ మండలం**



కంది పంట ఫిబ్రవరిలో రైతుల చేతికి వస్తుంది. కనుక ఏప్రిల్, మే వరకు కొనుగోలు కేంద్రం గడువు పెంచాలి. గిట్టుబాటుధర కల్పించి కొనుగోలు చేయాలి. తేమశాతం పేరుతో కొర్రీలు పెడితే ప్రైవేటు వ్యాపారులకు అవకాశం దొరకుతుంది..

## నిధులు కాగితాల్లో...

# పనులు పెండింగ్‌లో..!

- ఎల్‌ఆర్‌ఎస్ నిధుల వినియోగానికి అనుమతి ఉన్నా ముందుకుసాఆగని అభివృద్ధి పనులు
- సాధారణ నిధల పరిస్థితీ అంతే..
- ఇదీ.. ఖమ్మం కార్పొరేషన్‌లో పరిస్థితి



**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 3:** ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.63కోట్లు, ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి నిధులు రూ.23 కోట్లు, డివిజన్ల అభివృద్ధికి తొలివిడత రూ.15కోట్లు, రెండోవిడత రూ.12.50కోట్లు.. ఈ లెక్కలన్ని చూస్తుంటే అమ్మో... ఖమ్మం కార్పొరేషన్‌లో రూ.100కోట్లకుపైగా నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నారని అనుకోవచ్చు. కానీ ప్రస్తుతం ఈ నిధులన్నీ కాగితాల్లోనే ఉన్నాయి. అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయి. అసలు పనులకు అనుమతులు లేవు. గతంలో టెండర్లు పిలిచిన వాటికి అగ్రిమెంట్లు ఇవ్వలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పాలకవర్గం ఏర్పడి మార్చి నెలవరకు రెండేళ్లు పూర్తికావస్తున్నా అభివృద్ధి పనులు ముందుకు సాగకపోవడంతో కార్పొరేటర్లు ఇరకాటంలో పడుతున్నారు. ప్రజలు వారిని నిలదీస్తున్నారు.

### ఎల్‌ఆర్‌ఎస్ నిధుల వినియోగానికి అనుమతి వచ్చినా...

అక్రమప్లాట్లు, లేఅవుట్లను క్రమబద్ధీకరణ (ఎల్‌ఆర్‌ఎస్)చేయడం ద్వారా ఖమ్మం కార్పొరేషన్‌కు రూ.66కోట్ల ఆదాయం వచ్చింది. అందులో రూ.63కోట్ల అభివృద్ధి పనులకు వినియోగించుకోవచ్చని రాష్ట్రప్రభుత్వం జీవో జారీచేసింది. అందులో రూ.60కోట్లు రహదారులు, డ్రెయిన్ల నిర్మాణాలకు, రూ.3కోట్లు శ్మశానవాటికల నిర్మాణాలకు ఖర్చు చేయాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా మునిసిపల్ సాధారణ నిధుల నుంచి డివిజన్‌కు రూ.25 లక్షల వంతున రూ.12.50కోట్లు కేటాయించారు. అటు ఎల్‌ఆర్‌ఎస్ నిధుల వినియోగానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినా ఇటు మునిసిపల్ సాధారణ నిధులు కేటాయించినా అభివృద్ధి పనులు మాత్రం ముందుకు సాగడంలేదు. ఇవికాక ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధులు రూ.23కోట్లు ఉన్నాయి. వాటినీ వినియోగించుకోవడం లేదు.

### అంచనా విలువల్లో గందరగోళం..

ఏయే డివిజన్లకు అభివృద్ధి పనులకు ఎంత కేటాయించాలో ప్రతిపాదనలు తయారుచేశారు. అయితే అంచనా విలువల్లో (ఎస్టిమేట్స్) గందరగోళం ఏర్పడింది. ఇంజనీరింగ్‌శాఖ అధికారులు తయారుచేసిన ప్రతిపాదనలు, అంచనాలను కమిషనర్ ఒప్పుకోవడం లేదని తెలుస్తోంది. కాగితాల మీద మ్యాపులు కాదని, సాంకేతికంగా అంచనాలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఖమ్మం కార్పొరేషన్‌లో అంచనా విలువలు తయారు చేసేందుకు సాంకేతిక పరికరాలు లేవు. దీంతో హైదరాబాద్ నుంచి నిపుణులను పిలిపించారు. రహదారుల లెవల్స్ చూసే టోటల్‌స్టేషన్ యంత్రం ఖమ్మం కార్పొరేషన్‌లో లేదు. ఆ యంత్రం ద్వారా లెవెల్స్ చూసి అనంతరం ఆటోకాడ్ సాఫ్ట్‌వేర్ ద్వారా మ్యాప్‌లు ఇవ్వాలని కమిషనర్ చెబుతున్నారు. ఇందుకోసం హైదరాబాద్ నుంచి సాంకేతిక నిపుణులను పిలిపించి రహదారుల లెవల్స్, డ్రెయిన్ల కొలతలు తీయించారు. వారు సదరు కొలతలు తీసుకుని వెళ్లారు. అక్కడి నుంచి మ్యాపులు రావాలి. తరువాత టెండర్లు పిలవాలి. ఈ పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

### పాత పనుల పరిస్థితి అంతే..

కార్పొరేషన్‌కు పాలకవర్గం ఏర్పడిన తరువాత అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో డివిజన్‌కు రూ.30లక్షల వంతున రూ.15కోట్లు కేటాయించారు. రెండేళ్లు కావస్తున్నా అందులో ఇంకా సుమారు రూ.4కోట్ల పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. సదరు కాంట్రాక్టర్లను తొలగించి మళ్లీ టెండర్లు నిర్వహించారు. వాటిలో కొన్నింటిని ఆమోదించలేదు. ఆమోదించిన వాటికి అగ్రిమెంట్లు ఇవ్వలేదు. దీంతో పాత పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి.

# కలప పట్టు.. కాసులు కొట్టు

- కలప స్మగ్లర్లకు దారిస్తున్న కొందరు అటవీ సిబ్బంది
- లారీలు పట్టుబడితే ఉన్నతాధికారుల పేరుతో హడావుడి
- సీజ్ చేస్తామంటూ బెదిరింపులు.. ఆపై సెటిల్‌మెంట్

**(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)**

సంపాదనే ధ్యేయంగా అక్రమార్కులు అడవులపై పడి వృక్ష సంపదను తెగనరికేస్తున్నారు. ఒకప్పుడు ఖమ్మం జిల్లా అనగానే అపార వృక్ష సంపదతో చిక్కగా అల్లుకున్న పచ్చదనం స్ఫురించేది. కానీ ఇప్పుడదంతా గతం.. కాసుల కక్కురిలో రెండు జిల్లాల్లో కలప అక్రమ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. పగలు, రాత్రి తేడా లేకుండా కలప స్మగ్లర్లు యథేచ్ఛగా అక్రమ రవాణా సాగిస్తునే ఉన్నారు. అయితే ఈ దందాలో కొందరు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది ప్రమేయంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా రవాణా అవుతున్న కలప పట్టుబడితే కొందరు అధికారులు వారి నుంచి డబ్బు దండుకుని దందాకు సహకరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దానికి ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన సంఘటనే నిదర్శనంగా నిలుస్తోంది.

### సంఘటన జరిగిందిలా...

డిసెంబరు 31 మధ్యాహ్నం 12గంటలు... ఏపీ రిజిస్ట్రేషన్‌తో పాతబడిన ఓ లారీ భారీలోడుతో పైన టార్పాలిన్ కట్టుకుని వెళుతుండగా ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ దాటిన తర్వాత ఎస్సీ హాస్టల్ సమీపంలో కొందరు అటవీ సిబ్బంది అడ్డుకున్నారు. లారీలో ఉన్నది దొంగ సరుకు కావడంతో సంబంధిత వ్యక్తులు భయపడుతూనే కిందకు దిగారు. తర్వాత లారీ ఆపిన వ్యక్తుల హడావుడి చూసి హడలెత్తిపోయారు. కొద్ది సేపటికి మరికొంత మంది సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. అంతే అప్పటికే లారీ ఆపినవారు 'మాసారు వచ్చారు... ఇక మీలారీ సీజ్ అయినట్లే' అని బెదరగొట్టారు. చుట్టుపక్కల ఉన్నవారికి కూడా వీరి అడావుడి చూసి లారీని సీజ్ చేస్తారేమో అన్న అభిప్రాయానికి వచ్చారు. కానీ ఒక గంట తర్వాత సదరు లారీ యథేచ్ఛగా రోడ్డుపైకి చేరింది. ఎందుకంటే అక్కడ ఉన్న సిబ్బంది వారితో బేరమాడి సుమారు రూ.లక్ష వరకు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనలో గమనించాల్సిన విషయం ఎంటంటే.. అసలు అక్కడికి పై అధికారి అంటూ ఎవరూ రాలేదు. అక్కడున్న సిబ్బందే మరికొంత మంది సిబ్బందిని పిలిపించి మేనేజ్ చేశారు. అదే రోజు సాయంత్రం మరో లారీని కూడా ఇదేరకంగా నిలిపి నగదు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఉన్నతాధికారులకు తెలియకుండానే...

వాస్తవానికి అటవీశాఖ సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన తరువాతనే రైడ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. అయితే అటవీ శాఖలోనూ ప్రస్తుతం రెండు రకాల స్క్వాడ్‌లు ఉన్నాయి. ఒకటి సాధారణ స్క్వాడ్, మరొకటి టాస్క్‌ఫోర్స్ టీం ఉంది. ఈ ఘటనలో లారీని ఆపిన వారిలో కేవలం ఇద్దరు మాత్రమే యూనిఫాంలో ఉండగా, మిగతా వారందరూ సివిల్ డ్రస్సుల్లో ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒకవేళ నిజంగా అటవీశాఖ సిబ్బందే అయితే ఆ రెండు టీంలలో ఎవరు వచ్చారు. రెండు శాఖకు సంబంధించిన ద్విచక్రవాహనాలు, మరో రెండు సాధారణ ద్విచక్రవాహనాల్లో మొత్తం ఎనిమిది మంది అక్కడకు చేరకున్నట్లు తెలుస్తోంది. బేరమాడిన అనంతరం యూనిఫాంలో ఉన్న వ్యక్తి, స్మగ్లర్లతో కలిసి సమీపంలో ఉన్న హాస్టల్ లోపలికి వెళ్లి వచ్చారు. అనంతరం లారీ వదిలేశారు. అది వెళ్లగానే వారు వెళ్లిపోయారు. లోపల ఏం జరిగిందనేదానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అసలు వారు సిబ్బందేనా..?**

ఇదిలా ఉండగా అసలు ఈ ఘటనలో పాలుపంచుకున్నది నిజంగా సిబ్బందేనా? లేక వేరే ఎవరైనా సిబ్బంది ముసుగులో వసూళ్లకు పాల్పడ్డారా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే ఇంత జరిగినా ఉన్నతాధికారులకు విషయం తెలియకపోవడం గమనార్హం. అయితే దీనిపై లారీలో ఉన్నవారిని అడగగా వేపదుంగలు ఉన్నాయనీ, అధికారుల అనుమతి ఉందని తెలిపారు. కానీ అన్ని అనుమతులు ఉన్నప్పుడు అధికారులతో బేరలాడాల్సిన అవసమేముందని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### పత్తి, మిర్చి ముసుగులో..

కలప దందాను అక్రమార్కులు చాలా చాకచక్యంగా సాగిస్తున్నారు. తొలుత చెట్లను నరికి తర్వాత దుంగలుగా చేసి వివిధ మార్గాల ద్వారా తరలిస్తున్నారు. దుంగలను తరలించడం పెద్ద సవాల్‌తో కూడిన వ్యవహారం. ఎక్కువ మొత్తంలో పట్టుబడితే తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది. వీటన్నింటినీ అధికమించి పని సులువుగా కావాలంటే కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. అందులో భాగంగానే మిర్చి, పత్తి లోడుల మాటున టార్పాలిన్ పట్టాలను కట్టి పగలు, రాత్రి తేడాలేకుండా రవాణా సాగిస్తున్నారు. భద్రాచలం, ఇల్లెందు, కారేపల్లి నుంచి దుంగలు తరలివెళ్లడం నిత్యకృత్యంగా మారింది. ఆయా ప్రాంతాల నుంచి ఖమ్మం, ఇక్కడి నుంచి హైదరాబాదు, రాజమండ్రి ప్రాంతాలకు తరలిస్తున్నట్టు తెలుస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ రావాణాను అరికట్టాలని, కలపను పట్టుకొని నగదు తీసుకుని వదిలేసిన సంఘటనపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



రంగులు వేయండి



## నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



## సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

## ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ
2.CRANE
3.बगुला



## పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

**భావం :** జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

## జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

## సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

# కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. పార్కులా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

## గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణ సంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



చుక్కలు కలపండి



## జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▸..............
2. NDGAIH ▸..............
3. AKTIL ▸..............
4. HAGKLOE ▸..............
5. AADZ ▸..............

## జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
అరుగు

నేర్చుకుందాం! Anger = కోపం




## పొడుపు కథ

ఎందరు ఎక్కినా విరగని మంచం

## మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం. ఉత్తములు సాహచర్యమూ అంతే!..





బొమ్మ గీయండి

# ‘భగీరథ’తో తాగునీటి కష్టాలకు చెక్

- **ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి**
- **పాలేరు సెగ్మెంట్ సందర్శన**


జీళ్లచెర్వులో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటును పరిశీలిస్తున్న దృశ్యం

**కూసుమంచి, జనవరి 3:** రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కూసుమంచి మండలంలో నిర్మిస్తున్న మిషన్ భగీరథ పాలేరు సెగ్మెంట్‌ను ఆయన సందర్శించారు. పాలేరు జలాశయం ఆవరణలో నిర్మించిన ఇన్‌టెక్‌వెల్ పంప్ హౌజ్, జీళ్లచెరువులో నిర్మించిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ట్రయల్‌రన్ నడుస్తుండగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26 సెగ్మెంట్లలో పథకం నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే 12 సెగ్మెంట్లలో నిర్మాణం తుదిదశకు చేరుకుందని త్వరలో రక్షిత తాగునీరు సరఫరా చేయనున్నట్టు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఇరుజిల్లాల్లోని 40 మండలాల పరిధిలో 2,658 గ్రామాలకు 25లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యంగా భగీరథ నిర్మాణం జరిగినట్టు తెలిపారు. అన్ని గ్రామాలకు పైప్‌లైన్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. పాలేరు సెగ్మెంట్ పరిధిలో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలతో పాటు, మధిర నియోజకవర్గంలోని చింతకాని, ముదిగొండ మండలాలకు అందుతుందన్నారు. తిరుమలాయపాలెం మండలానికి మాదిరిపురం వద్ద నిర్మించిన హెడ్‌వర్క్స్ నుంచి తాగునీరు అందుతుందన్నారు. ఒక్కో వ్యక్తికి 100 నుంచి 130 లీటర్ల చొప్పున 90 ఎంఎల్‌డీ నీటిని అందిస్తామన్నారు. పాత ఆర్‌డబ్ల్యూఎస్ పథకంతో సంబంధం లేదని మొత్తం కొత్త పథకం నిర్మాణం జరుగుతుందని ఈఎన్‌సీ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో దాదాపు సంక్రాంతి దాటిన తర్వాత పూర్తిస్థాయిలో అన్ని గ్రామాలకు రక్షిత తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. ఇందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో శ్రమిస్తోందని వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ విజయ్‌పాల్‌రెడ్డి, ఎస్‌ఈ శ్రీనివాసరావు, ఈఈ శ్యామ్‌రావు, డీఈ మాణిక్‌రావు, పుష్పలత, ఏఈ మురళీకృష్ణ గజ ఇంజనీరింగ్ మేనేజర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


పాలేరులో ఇన్‌టెక్‌వెల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

భద్రాచలం ఏరియా వైద్యశాలకు

# త్వరలో వంద పడకల ఎంసీహెచ్ భవనం

- **కాయకల్ప అధికారుల బృందం ముఖ్య ప్రతినిధి డాక్టర్ అశోక్‌కుమార్**
- **వైద్యశాలను తనిఖీ చేసిన బృందం**

**భద్రాచలం, జనవరి 3:** ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలిక వసతులు, సదుపాయాలు, వైద్యులు, సిబ్బంది నియామకాలు, ఇతరాత్ర అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని, భద్రాద్రి జిల్లా భద్రాచలం ఏరియా వైద్యశాలకు త్వరలో 100పడకల ఎంసీహెచ్ భవనం, డయాలసిస్ సెంటర్ రానుం దని కాయకల్ప అధికారుల బృందం ముఖ్య ప్రతినిధి డా.అశోక్‌కుమార్ పేర్కొన్నారు. భద్రాచలంలో బుధవారం ప్రభుత్వ ఏరియా వైద్యశాలను కాయ కల్ప అధికారుల బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా డా.అశోక్‌కుమార్ ‘ఆంధ్రజ్యోతి’తో మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్ పరిధిలోని 11 ఏరియా వైద్యశాలలను ఎంపిక చేసి వాటిలో ఉత్తమమైన వైద్యశాలను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రథమ స్థానంలో ఉన్న వైద్యశాలకు రూ.25 లక్షలు, ద్వితీయ స్థానం


రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం



వైద్యశాలకు రూ.10లక్షలు అందజేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాయకల్ప అవార్డులను ప్రవేశ పెట్టిందన్నారు. దీంతో ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా పేదలకు అధునాతన వైద్యం అందుతోందన్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు విశ్వాసం పెరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం ఏరియా వైద్యశాలలో ఇప్పటికే ఎన్నో ఆధునిక వైద్యపరికరాలు అందుబాటులోకి రాగా.. త్వరలో 100 బెడ్ ఎంసీహెచ్ భవనం, డయాలసిస్ సెంటర్ రానుందని తెలిపారు. భద్రాచలం వైద్యశాల మరోసారి ప్రథమం వచ్చే అవకాశం లేకపోలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

**ఏరియా వైద్యశాలను తనిఖీ చేసిన కాయకల్ప బృందం**

భద్రాచలం ఏరియా వైద్యశాలను బుధవారం కాయకల్ప అధికారుల బృందం పరిశీలించింది. డా.అశోక్‌కుమార్, డా.ఉమా శంకర్, డా.శ్రీకృష్ణ, డా.ప్రదీప్‌లతో కూడిన ఈ బృందం ఏరియా వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఏరియా వైద్య శాలలో పరిశుభ్రత, రోగులకు అందుతున్న వైద్యం, పారిశుధ్యం, మందులు, వైద్య పరీక్షలు ఏవిధంగా నిర్వహిస్తున్నది స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డా.ఎంవి కోటిరెడ్డి, ఆర్.ఎం.ఓ డా. చావా యుగందర్‌లతో వివిధ అంశాలపై మాట్లాడారు. అలాగే సిబ్బందితో వారు ఏవిధంగా రోగులకు సేవలందిస్తున్నది. వ్యర్థాలను ఏవిధంగా భద్రపరుస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

● **రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు**

# సెమీస్‌కు ఖమ్మం మహిళా జట్టు

**ఖమ్మంస్పోర్ట్స్, జనవరి 3:** జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్, సర్దార్‌పటేల్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు సెమీస్‌కు చేరాయి. పోటీల రెండోరోజు లీగ్, క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లను నిర్వహించారు. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఖమ్మం మహిళల జట్టు కరీంనగర్ జట్టుపై 43-42 స్కోరుతేడాతో గెలుపొంది సెమీస్‌కు చేరింది. అదేవిధంగా హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ జట్లు సెమీస్‌కు అర్హత సాధించాయి.



సెమీస్‌కు చేరిన ఖమ్మం మహిళా జట్టు, రంగారెడ్డి పురుషుల జట్టు

పురుషుల క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో ఖమ్మం జట్టుపై రంగారెడ్డి జిల్లా జట్టు 52-38 స్కోరు తేడాతో గెలుపొంది సెమీఫైనల్‌కు చేరింది. హైదరాబాద్, మెదక్, రంగారెడ్డి జట్లు కూడా సెమీస్‌కు చేరాయి. పోటీలను జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ ఎంవీ రమణ, నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ పీవీ రమణ తదితరులు సమీక్షిస్తున్నారు.

# ‘గూడెం’లో రాష్ట్రస్థాయి టీ-20 క్రికెట్ పోటీలు ప్రారంభం

- **లీగ్ పోటీల్లో పాల్గొన్న నాలుగు జిల్లాల జట్లు**
- **ఉమ్మడి జిల్లా జట్ల విజయం**

**కొత్తగడెఎం పోస్టాఫీస్ సెంటర్, జనవరి 3:** కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి (కాకా) స్మారక రాష్ట్రస్థాయి తెలంగాణ టీ-20 క్రికెట్ లీగ్ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన సింగరేణి ప్రకాశం స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలకు నాలుగు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. తొలి మ్యాచ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూర్యాపేట జిల్లాల మధ్య జరిగిన పోటీలను ఉమ్మడి జిల్లాల క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకటేశ్వరరావు (వెంకట్) ప్రారంభించారు. నిర్ణీత 20 ఓవర్లకు జరిగిన తొలి మ్యాచ్‌లో సూర్యాపేట జట్టును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓడించి విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 194 పరుగులు చేసి 9 వికెట్లు కోల్పోయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టులో సత్య 52 అత్యధిక పరుగులు సాధించగా, నందు రెడ్డి 40, సాయికుమార్ 33, డేవిడ్ 28 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన సూర్యాపేట జిల్లా జట్టు నిర్ణీత 20ఓవర్లలో 94/9 తక్కువ స్కోరుకే పరిమితమై ఓటమి పాలైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టులో బౌలింగ్ విభాగంలో స్పిన్నర్ సాయి వంశీ నాలుగు ఓవర్లలో 20పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. మరో బౌలర్ నందురెడ్డి 13 పరుగులు ఇచ్చి 3వికెట్లు తీశాడు. సూర్యాపేట జట్టులో బి.అనిల్ 22 పరుగులు సాధించాడు. అనంతరం ఖమ్మం - మహబూబాబాద్ జిల్లాల జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఖమ్మం జిల్లా జట్టు 195పరుగులు సాధించి 6 వికెట్లు కోల్పోయింది. ఈ జట్టులో రవి సుమంత్ 58, శ్రీనివాస్ 56 అత్యధిక పరుగులు చేశాడు. అభిలాష్ 30 పరుగులు నాటౌట్‌గా నిలిచాడు. మహబూబాబాద్ జిల్లా జట్టు బౌలింగ్ విభాగంలో సుధీర్‌రెడ్డి 30 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు సాధించారు. మహబూబాబాద్ జట్టు 113 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. ఖమ్మం జిల్లా జట్టు బౌలింగ్ విభాగంలో 19 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు, అభిలాష్ 5 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశారు. తొలి రోజు విజే తలుగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా జట్లు నిలిచాయి. రెండవ రోజు భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్, ఖమ్మం - సూర్యాపేట తలపడతాయని జిల్లా క్రికెట్ కోచ్ సన్నీ సోబర్స్ తెలిపారు.


టాస్‌వేసి ప్రారంభిస్తున్న జిల్లా క్రికెట్ కార్యదర్శి చేకూరి వెంకటేశ్వరరావు


భద్రాద్రి కొత్తగూడెం - సూర్యాపేట జట్ల మధ్య మ్యాచ్‌లో బ్యాటింగ్ దృశ్యం

# శీతలం.. జర పదిలం

8 చలిగాలితో చుట్టేస్తున్న రోగాలు
8 ముందు జాగ్రత్తతోనే అనారోగ్యానికి చెక్







చలికాలంలో వచ్చే వ్యాధులు

### ఏ జాగ్రత్తలు తీసుకోవాలి..?

8 అతివేడి, అతి చల్లని నీటితో స్నానం చేయకూడదు. గోరువెచ్చని నీటితో స్నానం చేసి, పొడి గుడ్డతో తుడుచుకున్నాక కొబ్బరి నూనె రాసుకోవాలి.

8 మంచు కురిసే వేళలో ఆరుబయట నడక, వ్యాయామం మంచిదికాదు. చల్లగాలి, మంచు, ప్రభావం చర్మంపైనా, గొంతు, ఊపిరితిత్తులపైనా చూపుతుంది.

8 బయటకు వెళ్లేటప్పుడు ప్రయాణ సమయంలో చలిగాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా ముక్కుకి పరిశుభ్రమైన వస్త్రం కట్టుకోవాలి. దగ్గు, జలుబు దూరం చేసుకోవచ్చు.

8 ఆస్తమా, ఇతరత్రా ఊపిరితిత్తుల వ్యాధులున్నవారు ఇంట్లోనే వ్యాయామం చేసుకోవడం ఉత్తమం.

8 ఏసీ, ఫ్రిజ్‌లు వాడకూడదు. ఫ్రిజ్ ఉపయోగించినా నిల్వ ఉన్న పదార్థాలు తినకూడదు. తప్పని పరిస్థితుల్లో ఏసీ వాడితే 26, 28 డిగ్రీలు పెట్టుకోవాలి.

8 ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలి. దీనివల్ల జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాచి చల్లార్చిన నీటినే తాగాలి.

8 శరీరంపై చల్లగాలి ప్రభావం లేకుండా వీలైనంత వరకు ఒంటిపై దుస్తులు వేసుకోవాలి. మరీ చలిగా ఉంటే స్వెట్టర్ ధరించడం మంచిది.

8 అవకాశం ఉన్నవారు గదిలో హీటర్లు వాడాలి. గదిని ఎప్పుడూ వెచ్చగా ఉంచుకోవాలి. గదిని వేడిగా ఉంచేందుకు కుంపట్లు పెట్టకూడదు. దీని నుంచి వెలువడే పొగతో సమస్యలు వస్తాయి.

8 ఎక్కువగా ద్రవపదార్థాలు తీసుకోవాలి. నీటిని కూడా ఎక్కువగా తాగాలి. కూల్‌డ్రింక్‌లు, ఐస్‌క్రీంలకు దూరంగా ఉండాలి.

8 దోమలను నిరోధించే సాధనాలు వాడాలి. అవకాశం లేనివారు దోమతెరలు వాడుకోవడం మంచిది.

8 పోషకాహారాన్ని తీసుకోవడం మంచిది. పిల్లలకు క్రమంతప్పకుండా ఉడికించిన గుడ్డును తినిపించాలి. దీనివల్ల వారిలో జీర్ణశక్తి పెరుగుతుంది.

8 పిల్లల శరీరం ఎప్పుడూ వెచ్చగా ఉండేటట్లు చూడాలి. దీనివల్ల వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)**

శరీరానికి.. బయట వాతావరణ పరిస్థితులకు అవినాభావ సంబంధం ఉంది. మనం పీల్చేగాలి స్వచ్ఛంగా ఉండగానే సరిపోదు.. అది నిర్ణీత ఉష్ణోగ్రతలో ఉండాలి. అతిగా చల్లబడినా, అతిగా వేడిగా ఉన్న ఇబ్బందే. ఇలాంటి పరిస్థితుల్లో శరీరంలో మార్పులుచోటు చేసుకుంటాయి. ప్రస్తుతం శీతాకాలంలో చలిగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ అతిశీతల గాలులను పీల్చితే పలు రోగాలు చుట్టుముడతాయి. అందువల్ల శీతాకాలంలో జాగ్రత్తలు తప్పనిసరి అంటున్నారు వైద్యులు.

### ప్రధాన రోగాలు...

**ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్..**

ఈ కాలంలో పిల్లలు, పెద్దలు అందరిలోనూ ప్రధానంగా కనిపించే సమస్య ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్. ఉదయం, సాయంత్రం పూట గాలి అతి చల్లగా ఉంటుంది. ఈ గాలి పీల్చినప్పుడు అంగటిలోని స్రావాలతో చర్య జరిగి దగ్గు రావడం, రొంపతో ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ వస్తాయి. అందువల్ల చల్లగాలి పీల్చకుండా అన్ని వేళలా ముక్కుకు గుడ్డ కట్టుకోవాలి. అస్తమా ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.

**చర్మం పగులుతుంది..**

చలిగాలికి చర్మం ముడుచుకుపోతుంది. దీన్నే ఫ్రోస్‌బైట్ అంటారు. ఎంతో కష్టపడితే తప్ప చెమట పట్టదు. దీనివల్ల చర్మం సహజత్వాన్ని కోల్పోతుంది. కొందరి చర్మం పొలుసుబారుతుంది. తెల్లగా మారుతుంది. చర్మం డ్రై అయినందువల్ల ఎదురయ్యే సమస్యలు ఇవి. అందువల్ల చర్మం పొడిబారకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.



**స్వైన్‌ఫ్లూ, ఇన్‌ఫ్లూయెంజా, డెంగ్యూ..**

శీతాకాలంలో ప్రధానంగా చుట్టుముట్టే రోగాలు స్వైన్‌ఫ్లూ, ఇన్‌ఫ్లూయెంజా, డెంగ్యూనే. జ్వరం ఎక్కువరోజులు ఉండడం, ఒంటిపై దద్దుర్లు, కీళ్లనొప్పులు వంటిరోగ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. డెంగ్యూవల్ల ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గిపోయే ప్రమాదం ఉంది. తక్షణమే స్పందించకపోతే ప్రాణాలకే ప్రమాదం.

**ఏడాదిలోపు పిల్లలు జాగ్రత్త..**

ఏడాదిలోపు పిల్లలను జాగ్రత్తగా పెంచాలి. వీరి చర్మం అడుగున కొవ్వుపొరలు తక్కువగా ఉన్నందున ఎక్కువ చలిని తట్టుకోలేరు. అందువల్ల వారి శరీర ఉష్ణోగ్రత క్రమబద్ధంగా ఉండేలా చూడాలి. రెండురోజులకు ఒకసారి గోరువెచ్చని నీటితో స్నానం చేయించాలి. ఆరుబయట కాకుండా స్నానాల గదిలోనే స్నానం చేయించాలి. స్నానం చేసిన వెంటనే పొడివస్త్రంతో తుడవాలి. వెంటనే నూలు వస్త్రాలువేసి వాటిపై స్వెట్టర్లు వేయాలి. తలకు మంకీ క్యాప్, కాళ్లకు సాక్సులు, చేతులకు గ్లౌజ్‌లు వేయాలి. శరీరాన్ని టర్కీ టవల్ లేదా దళసరి వస్త్రంతో కప్పాలి. పడుకునేటప్పుడు బిడ్డను గట్టిగా ఆనుకుని తల్లి పడుకోవాలి.



**వ్యాక్సిన్లు వేయించాలి..**

స్వైన్‌ఫ్లూ, ఇన్‌ఫ్లూయెంజాలు రాకుండా ముందు జాగ్రత్తగా వ్యాక్సిన్లు వేయించాలి. అనారోగ్యం చేస్తే తక్షణం వైద్యుడిని సంప్రదించాలి. ప్రధానంగా జలుబు ఉంటే సాధారణ జలుబేనని అశ్రద్ధ చేయవద్దు. ఇది భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లల్లో ఎదుగుదల, జ్ఞాపకశక్తి, జీర్ణశక్తి మందగిస్తాయి. పిల్లలకు గోరువెచ్చగా ఉన్న ఆహారమే తినిపించాలి. దోమలనుంచి రక్షణకు దోమతెరలు, రిఫరెంట్లు వాడాలి. చలికాలంలో ఆ హారం జీర్ణం కాదన్నది ఒట్టి భ్రమేనని పౌష్టికాహారం పెడితే పిల్లల్లో జీర్ణశక్తి పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు ప్రయత్నిస్తే రోగనిరోధశక్తి పెరుగుతుంది.

**పిల్లలపై శ్రద్ధపెట్టాలి..**

శీతాకాలంలో చిన్నపిల్లల పట్ల ఎక్కువ కేర్‌తీసుకోవాలి. ప్రధానంగా బిడ్డను శరీరానికి ఆనించుకుని తల్లి పడుకోవాలి. దీన్నే 'కంగారు మదర్ కేర్' అంటారు. ఒకరిశరీరం మరొకరికి తగలడం వల్ల వెచ్చదనం ఉత్పన్నమవుతుంది. దీనివల్ల ఇద్దరికి ఎంతో మేలు జరుగుతుంది. శిశువుకు తల్లివెచ్చదనం సోకడంతోపాటు చనుబాలుబాగా వస్తాయి. శిశువులో రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. పిల్లలను ఎట్టిపరిస్థితిలోనూ బయట తిప్పకూడదు. ఒక వేళ తీసుకెళ్లాల్సివస్తే చల్లగాలి ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

**జాగ్రత్తలు పాటించాలి.. డాక్టర్ చల్లగుల్ల రాకేష్**



చలికాలంలో మంచు వల్ల గాలిలో క్రిములు తిష్టవేస్తాయి. అందుకే వాయుకాలుష్యం అధికంగా ఉంటుంది. ఈ పరిస్థితిల్లో బయటకు వెళ్లేప్పుడు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్నారులకు వెచ్చదనం ఉండేలా చూసుకోవాలి. పొగ మంచులో తిప్పవద్దు. చలి తీవ్రత ఎక్కువ ఉంటే ప్రయాణం మానుకోవడం ఉత్తమం. శీతాకాలంలో ప్రత్యేకంగా ఆస్తమా ఉన్న రోగులు సాధ్యమైనంత వరకు సాయంత్రం వేళ బయటకు రాకుండా ఉండడం మంచిది. శ్వాసకోశ, చర్మ వ్యాధులు కూడా అధికంగా వచ్చే ప్రమాదం ఉంటుంది. అందువల్ల తగిన జాగ్రత్తలుపాటించాలి.

## ఇవి తినండి..



**వైరా:** చలి నుంచి తీసుకోవాల్సిన రక్షణ చర్యలతోపాటు, శీతాకాలంలో ప్రత్యేకమైన ఆహారం తీసుకోవాలి. వీటి గురించి వైరా కేవీకే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ జె.హేమంతకుమార్, శాస్త్రవేత్త ఐ.జ్యోత్స్న సలహాలు, సూచనలు చేశారు.

**ఉల్లి, తెల్ల ముల్లంగి, అల్లం:** వీటిలో ఐసోథయాసైనెట్స్, ఇండోల్స్, ఫైటో కెమికెల్స్ అధికంగా ఉంటాయి. వీటిలో క్యాన్సర్‌ను నియంత్రించే కారకాలు ఉంటాయి. దీనిలో ఉండే గాఢమైన సువాసనలు ఆహారానికి రుచిని పెంచుతాయి.

**కంద, బంగాళ దుంప:** వీటిలో ఉండే అధిక పిండి పదార్థాలు శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తాయి. శరీరానికి వెచ్చదనం ఇస్తాయి.

**ఆకుకూరలు:** పాలకూర, తోటకూర, మెంతికూర, పుదీనా, కరివేపాకు, కొత్తిమీర మొదలగునవి. వీటిలో బీటా కెరోటిన్ మరియు విటమిన్ సీ అధికంగా ఉంటాయి. ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి ఇన్ఫెక్షన్‌లను రాకుండా అడ్డుకుంటాయి.


**క్యారెట్:** క్యారెట్‌ని హల్వా రూపంలో తీసుకోవడం ఉత్తమం. ఇది విటమిన్ ఏ మరియు యాంటి ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది.

**చిక్కుళ్లు:** గోరు చిక్కుడు, చిక్కుడు, బఠాణిలో అధిక మాంసకృత్తులు ఉంటాయి. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచుతాయి.

**తాజా పండ్లు:** బొప్పాయి, పైన్‌ఆపిల్, ఉసిరి వంటి వాటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది.

**డ్రైఫ్రూట్స్:** ఖర్జూరాలను శీతాకాలంలో అధికంగా తినాలి. ఇవి తక్షణ శక్తిని అందించడమే కాకుండా.. ఐరన్, మెగ్నీషియం, కాల్షియం విటమిన్లు కలిగి ఉంటాయి. వీటిని మిల్క్‌షేక్‌లలో కలిపి తీసుకోవచ్చు.

**సుగంధ ద్రవ్యాలు:** ఇంగువ, మిరియాలు, మెంతులు, సోంపు, ఆవాలు, పసుపు, జీలకర్ర. ఇవి శీతాకాలంలో వచ్చే ఎముకల నొప్పిని తగ్గించడంలో ముఖ్య పాత్ర వహిస్తాయి.



# అటవీ పంట సంగతేంటి..?

8 తునికాకు టెండర్ల నిర్వహణలో జాప్యం
8 ప్రతి ఏటా డిసెంబరులోనే పూర్తి
8 అభయారణ్యంలో సేకరణపై సర్కారు నిషేధం
8 మిగిలిన ప్రాంతాల్లోని ఏజెన్సీవాసుల్లో ఆందోళన



తునికాకు సేకరిస్తున్న దృశ్యం(ఫైల్)

**పాల్వంచ రూరల్, జనవరి 3:** గిరిజనులు వేసవి పంటగా భావించే తునికాకు సేకరణ విషయం ఎటూ తేలలేదు. ప్రతీ ఏడాది డిసెంబర్‌లోనే టెండర్లు పూర్తిచేసే అధికారులు.. ఈ సారి ఇప్పటి వరకూ నిర్వహించలేదు. గత సంవత్సరం డిసెంబర్ చివరిలోనే రెండు దఫాలుగా టెండర్లు నిర్వహించారు. ఇప్పుడు కనీసం టెండర్ల షెడ్యూల్ కూడా విడుదల చేయలేదు. మరోవైపు.. అభయారణ్య పరిధిలోని వన్యమృగ సంరక్షణ ప్రాంతంలో తునికాకు సేకరణ నిషేధించడం.. మిగతా ప్రాంతాలలో ఇప్పటి వరకూ టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టకపోవడంతో ఏజెన్సీ ప్రజలు నిరాశ చెందుతున్నారు.

**లక్ష మందికిపైగా జీవనోపాధి..**

తునికాకు సేకరిస్తూ ఉమ్మడి జిల్లాలోని ఏజన్సీ ప్రాంతాల ప్రజలు లక్ష మందికి పైగా జీవనోపాధి పొందుతున్నారు. భద్రాచలం నార్త్, పాల్వంచ అటవీశాఖ, కొత్తగూడెం అటవీశాఖ డివిజన్, ఖమ్మం డివిజన్‌లలో ప్రధానంగా ఆకుసేకరిస్తున్నారు. ప్రతీఏటా డిసెంబర్‌లో టెండర్ల షెడ్యూల్ విడుదల చేసేవారు. ఈ ప్రక్రియ పూర్తికాగానే సంబంధిత కాంట్రాక్టర్లు ఫిబ్రవరి, మార్చి నెలలో మోడెం కొట్టే పనులు పూర్తి చేసేవారు. ఆ వెంటనే ఏప్రిల్, మే నెలలో ఆకుసేకరణ చేస్తుంటారు. నాలుగు డివిజన్‌లలో సుమారు లక్ష 20వేల మంది తునికాకు కార్మికులు ఈ పనిపై ఆధారపడి జీవనోపాధి పొందుతుంటారు.

**నిర్ధారించని ధర..**

గత సంవత్సరం ఉమ్మడి జిల్లాలో 90వేల 200స్టాండర్డు బ్యాగుల ఆకును సేకరించేందుకు అధికారులు లక్ష్యంగా పెట్టుకొని.. పూర్తి చేశారు. ఈ ఏడాది డివిజన్ల వారీగా ఆకు సేకరించే లక్ష్యం కూడా అంచనా వేయలేదు. ఒక స్టాండర్డు బ్యాగు ధరను కూడా అధికారులు నిర్ధారించలేదని తెలిసింది. 2016-2017లో ఒక స్టాండర్డు బ్యాగు ధర రూ.4,500 నుంచి 6వేల వరకు నిర్ణయించారు. ఆ మేరకు ఆకు సేకరణ చేశారు. భద్రాచలం, పాల్వంచ డివిజన్‌లలో నాణ్యతమైన ఆకు ఉండటంతో.. ఇక్కడ ఒక స్టాండర్డు బ్యాగు తునికాకు ధర రూ.6వేలు పలుకుతుండగా.. మిగతా ప్రాంతాలలో రూ.4,500 వరకు ఉంటుంది. అయితే.. ఈ సారి ఇప్పటి వరకూ టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో.. ఏజెన్సీ ప్రాంత ప్రజలు నిరాశ చెందుతున్నారు. వన్యమృగ సంరక్షణ పరిధిలో తునికాకు సేకరణను ప్రభుత్వం నిలిపేయడంతో కిన్నెరసాని అభయారణ్య ప్రాంతంలోని యానంబైలు, రేగళ్ల, చాతకొండ, మైళ్లవరం, పాల్వంచ ప్రాంతాలలోని ప్రజలకు జీవనోపాధి సమస్య ఎదురుకానుంది. మిగిలిన ప్రాంతాల్లోనూ ఇప్పటి వరకూ టెండర్ల ప్రక్రియ జరగకపోవడంతో వారిలోనూ ఆందోళన నెలకొంది. అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణ క్రమేపి తగ్గుతోందని, నాణ్యమైన ఆకు రావడం లేదని, కాంట్రాక్టర్లు వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనా.. ప్రభుత్వం వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అంధుల బంధువయా..





అంధులు చూడటమే అసాధ్యం. అలాంటిది చదవడం? దాన్ని గుర్తుంచుకొని రాయడం..?? ప్రతిభ చాటుకొని.. అడ్డంకులు దాటుకొని కొలువులు చేయడం..??? యస్.. అసాధ్యం సుసాధ్యమైంది! అంధుల బంధువు.. వారిలో ఒకరైన లూయీ ప్రత్యేకంగా ఓ లిపిని సృష్టించారు. తనదైన చరిత్రను కూడా సృష్టించారు. నేడు ఆయన జయంతి సందర్భంగా 'బ్రెయిల్ లిపి'పై ఓ కథనం...

**- ఖమ్మం సంక్షేమ విభాగం**

8 బ్రెయిలీ లిపి సృష్టికర్త.. చూపులేని వారికి అక్షర ప్రదాత
8 లూయీస్‌ను స్మరించుకుంటున్న దివ్యాంగులు
8 నేడు లూయీ బ్రెయిల్ జయంతి

**అంధుల జీవితాల్లో వెలుగు..**

ప్రపంచ వ్యాప్తంగా అంధకారంలో ఉన్న చూపులేనివారి జీవితాల్లో వెలుగులు నింపి, అంధుల అక్షర ప్రదాతగా నిలిచారు లూయి బ్రెయిల్. 1809లో పారిస్‌లో జనవరి 4న మానిక్‌భారన్, సైమన్ అనే దంపతులకు లూయి జన్మించారు. అయితే.. ఐదేళ్ల వయసులో గుర్రాలకు తండ్రి జీన్స్ తయారు చేస్తున్న క్రమంలో కత్తితో బ్రెయిల్ ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆ కత్తి కంటికి తగిలి ఒక కన్ను పోయింది. ఆ తర్వాత క్రమంలో అనారోగ్యంతో మరో కంటి చూపు సైతం పోయింది. అయితే.. తాను ఎలాగైనా చదువుకోవాలని తండ్రి వద్ద పట్టుబట్టడంతో.. బ్రెయిల్ తండ్రి పుస్తకంలోని అక్షరాలను ఒక చెక్కపై మేకులతో కొట్టేవాడు. వాటిని బ్రెయిల్ చేతితో స్పర్శించి, అక్షరాలను గుర్తించేవాడు. ఇలా చదువుకున్న బ్రెఇయల్.. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులను ఆశ్చర్యపరిచేవాడు.

**12గుర్తులతో లిపి..**

అంధులైన విద్యార్థులకు వృత్తి శిక్షణ సందర్భంగా తనకున్న అవగాహనతో 1784లో బ్రెయిల్ అంధుల లిపిని ప్రారంభించారు. రాగి రేకులపై నాడు అక్షరాలను నేర్చుకునే వారు. ఉబ్బెత్తుగా ఉండే అక్షరాలను రూపొందించటం ద్వారా.. అంధులు చదువు నేర్చుకోవచ్చని బ్రెయిల్ ప్రారంభించారు. నాడు సైనికులు యుద్ధంలో అనుసరించే సైగల్లో కొన్ని తీసుకొని 12 గుర్తులతో అంధుల లిపిని బ్రెయిల్ రూపొందించారు. తాను చదువుకున్న పాఠశాలలోనే.. తన 17వ ఏట ఉపాధ్యాయుడిగా మారాడు. బ్రెయిల్ లిపిలో తానే మార్పులు చేశారు. లెక్కలు వేసేందుకు, సంగీతాన్ని నేర్చుకునేందుకు అంధులకు అవకాశం కలగాలని.. 1829లో అంధుల లిపి పుస్తకాన్ని బ్రెయిల్ రూపొందించి ప్రచురించారు. అలా.. ఆయన రూపొందించిన లిపికి బ్రెయిల్ పేరు పెట్టి, 'బ్రెయిలీ లిపి'గా పిలుస్తున్నారు. 1852లో క్షయ వ్యాధితో బ్రెయిల్ మరణించారు.

**ఉమ్మడి జిల్లాలో 5,610 మంది అంధులు గుర్తింపు**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5,610 మంది అంధులను ఇప్పటి వరకు ప్రభుత్వశాఖల అధికారులు గుర్తించారు. వీరిలో ఖమ్మం జిల్లాలో 2,813 మంది భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో 2,797 మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంధుల కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుకునే అంధ విద్యార్థులకు రూ.700 ఉపకార వేతనాలు, 6నుంచి 8వ తరగతి వరకు రూ.వెయ్యి, తొమ్మిది, పదో తరగతి వారికి రూ.1,820, ఇంటర్ నుంచి డిగ్రీ వరకు ఏడాదికి రూ.4,200లను ప్రభుత్వం అందజేస్తోంది. డిగ్రీ పైన చదివే విద్యార్థులకు జావా సాఫ్ట్‌వేర్‌తో కూడిన ల్యాప్‌టాప్‌లను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. 40శాతం పైగా అంధత్వం ఉన్న వారికి ఉచిత బస్సు పాస్‌లను, ఆసరా పథకం ద్వారా ప్రతినెలా పింఛన్లు ఇస్తున్నారు. ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తోంది. తాజాగా.. అంధుల కోసం ఎలక్ట్రానిక్ కర్రలను ప్రభుత్వం అందిస్తోంది.

# ఖమ్మం



## ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**ఖమ్మం మయూరిసెంటర్, జనవరి3:** కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఆధార్ నమోదు కేంద్రాన్ని బుధవారం ఆంధ్రా బ్యాంకు మేనేజర్ రఘునాధరావు ప్రారంభించి మాట్లాడారు. నిత్యం కలెక్టరేట్‌కు వచ్చే వారు, ప్రజలు ఆధార్ కేంద్రంలో తమ కార్డును సవరణ, లేదా కొత్త కార్డులు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎక్సలెంట్ ఏజన్సీ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

### 'అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి'

**రఘునాధపాలెం, జనవరి3:** తల్లీబిడ్డల సంరక్షణ కోసం రాష్ట్రప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తోందని, ప్రతీ ఒక్కరు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రఘునాధపాలెం సర్పంచ్ రెంటాల ప్రసాద్ సూచించారు. బుధవారం గ్రామంలో అంగన్‌వాడీ మూడో సెంటర్‌లో నిర్వహించిన ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందుతుందా..? లేదా..? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రీ స్కూల్ పిల్లలకు అభివృద్ధి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, ఎస్‌కే. నజ్మా, పార్వతి, ఉషారాణి, కవిత, హెల్పర్ కొండమ్మ పాల్గొన్నారు.

### ఎస్‌బీఐటీలో జాతీయ గీతాలాపన

**ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 3:** నగరంలోని స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ గీతాలాపన చేశారు. ఇకనుంచి జనగణమన గీతాన్ని ప్రతిరోజు తమ కళాశాలలో ఆలపిస్తామని కళాశాల కరస్పాండెంట్ లాలయ్య తెలిపారు. జాతీయతాభావం, దేశభక్తి, మాతృదేశాభివృద్ధిలో కృషి చేసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

### చిమ్మపుడి పాఠశాలను తనిఖీచేసిన డీఈవో



రికార్డులు పరిశీలిస్తున్న డీఈవో

**రఘునాధపాలెం, జనవరి3:** మండలంలోని చిమ్మపుడి ప్రాథమిక పాఠశాలను డీఈవో వాసంతి బుధవారం తనిఖీ చేశారు. ఉదయం ప్రార్థన సమయానికంటే ముందే పాఠశాల చేరుకున్న ఆమె రికార్డులు పరిశీలించారు. ప్రార్ధనలో పాల్గొని అనంతరం మధ్యాహ్న భోజనంపై ఆరాతీశారు. ఆమె వెంట డీసీఈబీ సెక్రటరీ కె.వెంకటేశ్వరరావు, హెచ్ఎం శ్రీనివాసరావు ఉన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

- ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్
- 2, 4, 5 డివిజన్లలో ముగ్గుల పోటీ
- విజేతలకు బహుమతుల ప్రదానం



ముగ్గుల్ని తిలకిస్తున్న న్యాయనిర్ణేతలు, కార్పొరేటర్లు



బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే

**ఖమ్మం సాంస్కృతికం, జనవరి3:** మన సంస్కృతి, సాంప్రదాయాలను ఎప్పటికీ మరిచిపోవద్దని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం నగరంలోని 2, 4, 5 డివిజన్లలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు, యువతులు, చిన్నారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రకరకాల రంగవల్లుల్ని తీర్చిదిద్దారు. ఐదో డివిజన్‌లో జరిగిన ఈ పోటీలో సుమారు 165 మంది పాల్గొని ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ కొత్తపల్లి నీరజ, దోరేపల్లి శ్వేత, ప్రశాంతలక్ష్మి, నాగండ్ల కోటేశ్వరరావు, రామాచారి, ప్రసాద్, వడ్డే రమేష్, శ్రీనివాస్ తదితరులు ఆయా డివిజన్ల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలి

- ఏఈవో సాయిశిరణ్మయి

**ఖమ్మం వ్యవసాయం, జనవరి3:** రైతులు తమ పొలంలోని మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లను వెంటనే తొలగించాలని ప్రభుత్వం రైతులకు జనవరి 1 నుంచి 24 గంటల కరెంటు అందిస్తోందని వ్యవసాయ శాఖ ఏఈవో సాయి శిరణ్మయి అన్నారు. బుధవారం ఆమె 50వ డివిజన్ రామన్నపేటలోని రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఈవో సాయి శిరణ్మయి మాట్లాడుతూ ప్రస్తుతం ఆటోమేటిక్ స్టార్టర్లు వినియోగిస్తే కరెంటు అంతరాయాలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని అన్నారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోతాయని, కరెంటు అంతరాయం కలుగుతుందన్నారు. రైతులు ఈ విషయాలను గుర్తు పెట్టుకుని ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ అధ్యక్షురాలు పిట్టల సక్కుబాయి, రైతు సమన్వయ కమిటీ సభ్యులు బంధు సూర్యం, ఉపేందర్, నరేష్, రామ్మూర్తి, కృష్ణయ్య పాల్గొన్నారు.

## అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు



అనాథ మృతదేహాలను తీసుకెళ్తున్న అన్నం శ్రీనివాస్ బృందం

**ఖమ్మంటౌన్, జనవరి 3:** నగరంలోని అన్నంసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాలుగు అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. మరో మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీలో భద్రపర్చారు. నగరంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఐసోలేషన్ వార్డులో వైద్యం పొందుతూ నలుగురు మృతి చెందారు. ఔట్ పోస్టు పోలీసులు మార్చురీ సిబ్బంది సమాచారం మేర కు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు అన్నం సేవా ఫౌండేషన్ తరుపున అంత్యక్రియలు నిర్వహించారు. లెనిన్ నగర్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాల వద్ద అనాథ యువకుడు మృతి చెందటంతో టుటౌన్ పోలీసులు సమాచారం మేరకు అన్నం శ్రీనివాసరావు ఆ మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. ఈ కార్యక్రమాల్లో అన్నం సేవా సభ్యులు రాంబాబు, ముస్తఫా, చారి, వీరభద్రం, రామారావు పాల్గొన్నారు.

## 'శ్రమదోపిడీని అరికట్టాలి'



మాట్లాడుతున్న మంద వెంకటేశ్వర్లు

**ఖమ్మం మయూరిసెంటర్, జనవరి 3:** బయోమెట్రిక్ పేరుతో కార్పొరేషన్‌లోని పారిశుధ్య కార్మికుల వేతనాల్లో దోపిడీని అరికట్టాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలో గిరిప్రసాద్ భవనంలో జరిగిన మునిసిపల్ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బయోమెట్రిక్ హాజరు విధానానికి స్వస్తిపలికి కార్మికులకు రిజిస్టర్ హాజరు పద్ధతి పాటిస్తూ కార్మికుల వేతనాల్లో కోతలు లేకుండా ఇవ్వాలన్నారు. నకిరికంటి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బి. పాపారావు, హనుమంతు, హుస్సేన్, మహేష్, శ్రీను, తిరుపయ్య పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్‌కి ఆరు నెలల జైలు

**ఖమ్మం లీగల్, జనవరి3:** నేలకొండపల్లి మండలం రాజారాంపేటకు చెందిన నిందితుడైన ట్రాక్టర్ డ్రైవర్ కంతు ఉపేందర్‌కు ఆరు నెలల జైలుశిక్షతోపాటు రూ. 10వేల జరిమానా, లైసెన్స్ లేనందుకు వెయ్యి, ఇన్సురెన్స్ లేనందుకు వెయ్యి జరిమానా విధిస్తూ బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. లక్ష్మణ్ తీర్పు చెప్పారు. ఫిర్యాది కుమారుడైన పందిటి మోహన్‌రావు 2014 జనవరి 20వ తేదీ రాత్రి సుమారు 8.30 గంటలకు నేలకొండపల్లిలో ఉన్న తమ బంధువులు తీసుకొచ్చేందుకు బుద్దారం గ్రామ సమీపంలోకి వచ్చాడు. రాయిగూడెం దగ్గరకు వచ్చే సరికి ఎదురుగా వస్తున్న నిందితుడు ట్రాక్టర్‌ను అతివేగంగా నడిపి పందిటి మోహన్‌రావును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో గాయపడిన అతడిని ఆస్పత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలోనే మృతిచెందా రు. నిందితునిపై కొండపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫి ర్యాదు చేయగా నిందితుడిని అరెస్ట్‌చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ఖమ్మం మొబైల్‌కోర్టు కేసును విచారించి 2016 జూన్1న నిందితుడిపై నేరం రుజువుకానందున కింది కోర్టు నిందితుని విడుదల చేశారు. జిల్లా న్యాయమూర్తి కేసును విచారించి పై విధంగా తీర్పు చెప్పారు.

## 'ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి'



ధర్నా చేస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

**ఖమ్మం బైపాస్ రోడ్డు, జనవరి3:** ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ధర్నాచౌక్‌లో ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పేర్ల మధు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని స్పష్టమైన హామీనిచ్చి ఇప్పుడు మరిచి మాదిగలను మోసం చేసిందని అన్నారు. రాష్ట్రంలో వేలాది మంది మాదిగ వృత్తిదారులు ఉన్నారని, వారికి వృత్తిపరమైన పెన్షన్ రూ.2500 ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధాని మోదీతో మాట్లాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గురవయ్య, కనకరత్నం, పేరెల్లి ప్రవీణ్, రాజేందర్, వెంకన్న, నర్సింహారావు, నాగయ్య, ధర్మయ్య పాల్గొన్నారు.

## నగరంలో సినిమాలు

| | |
|---|---|
| ఆదిత్య | ఒక్కక్షణం |
| తిరుమల | టైగర్‌జిందాహై |
| వినోద | ఎంసీఏ |
| శ్రీనివాస | హలో |
| నర్తకి | ఖాకీ |
| సుందర్ | ప్రాజెక్టు జెడ్ |
| కిన్నెరసాని | 2 కంట్రీస్ |

365 రోజులు, 24 గంటలు మా సిబ్బంది మీకు అందుబాటులో... ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

| | | | | | |
|---|---|---|---|---|---|
| CH.Ramesh (SR) | K.Sudhkar (SR) | CH.Shaker Rao (SR) | M.Shivakrishna (SR) | T.Ramesh Babu (A.C.O) | M.V. Suryanarayana |
| Gandhichowk, Saradhi Nagar, Nelakondapally | Balepalli, Khanapuram, Terumalayapalem, Kusumanchi | Rotary Nagar, Gataya Center, Chintakane, Bonakalu | Srinivasa Nagar, Chirchi Compondu, Ragunathapalem, Konijarla | Khammam | Circulation Manager, Khammam |
| 9985444946 | 9985440745 | 9985456017 | 9985414392 | 9985411340 | 9985411350 |

### మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే

**ఖమ్మంటౌన్, జనవరి 3:** పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌ను బుధవారం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ హైదరాబాదులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. రాష్ట్రప్రభుత్వ నిధులతో ఖమ్మంలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి ఆయన వివరించారు.



# ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి

**ఖమ్మం బైపాస్‌రోడ్, జనవరి3:** సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదురుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘంజిల్లా అధ్యక్షుడు డాక్టర్ కేవీకృష్ణారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిర్రా రవి, నరేందర్, అజీజ్‌పాషా, రామ్మూర్తి, శ్రీనివాస్, బాలగంగాధర్, రాజేందర్ పాల్గొన్నారు.

**బీసీ సంఘం ఆధ్వర్యంలో..**

తెలంగాణ బీసీ, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు రెడ్డిబోయిన వరలక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షుడు పిండిప్రోలు రామ్మూర్తి, యాదవ సంఘం నాయకులు కూరాకుల నాగభూషణం ఆధ్వర్యంలో నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న పూలే విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ గౌడ్, అల్లిక వెంకటేశ్వర్లుయాదవ్, వెంకటరమణ, విజయ్‌కుమార్, యాకలక్ష్మి, జయమ్మ, ధనలక్ష్మి, రమాదేవి పాల్గొన్నారు



మాట్లాడుతున్న కూరాకుల నాగభూషణం

**తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**

తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుగు వెంకటరమణ యాదవ్, హర్షిణి డెవలపర్స్ అధినేత అల్లిక వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలోసుగుణారావు, శివకుమారి, వెంకన్న, వినయ్‌కుమార్, బద్రు నాయక్ పాల్గొన్నారు.

**టీఆర్ఎస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో..**

సావిత్రిబాయి పూలే జయంతిని టీఆర్ఎస్ బీసీసెల్ నగర అధ్యక్షుడు కాత్రాల శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని బల్లేపల్లి టీఆర్ఎస్ కార్యాలయంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**యూటీఎఫ్ ఆధ్వర్యంలో...**

**ఖమ్మం ఎడ్యుకేషన్:** నిమ్నజాతుల బాలికల విద్యకోసం, బాల్యవివాహాల కు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కోసం పోరాడిన ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని, ఆమె చరిత్రను మరిచిపోయారని యూటీఎఫ్ మహిళా ఉపాధ్యాయుల రాష్ట్ర ఫోరం కన్వీనర్ దుర్గాభవాని అన్నారు. బుధవారం నగరంలోని యూటీఎఫ్ భవన్‌లో జిల్లా కన్వీనర్ రమాదేవి అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయి జయంతి సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లడారు. సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి నర్సింహారావు, సంఘం నేతలు నాగమల్లేశ్వరరావు, వీరబాబు, రాజశేఖర్, వెంకన్న పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న టీవీవీ నాయకులు



టీవీవీఆధ్వర్యంలో...



టీఆర్ఎస్ బీసీసెల్ఆధ్వర్యంలో...

## '20, 21, 22 తేదీల్లో ప్రభుత్వ ఉద్యోగుల క్రీడలు'



సమావేశంలో మాట్లాడుతున్న ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం కలెక్టరేట్, జనవరి 3:** జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సహకారపరపతి, పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20, 21, 22 తేదీల్లో నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం నగరంలోని టీఎన్‌జీవో ఫంక్షన్‌హాల్‌లో 35 ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివిభాగాల, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో క్రీడాపోటీలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సమావేశంలో టీఎన్‌జీవో అధ్యక్ష, కార్యదర్శులు పొట్టపింజర రామయ్య, గంగవరపు బాలకృష్ణ, కేంద్రసంఘం కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, టీఎన్‌జీవో కోశాధికారి గోపాల్, యూటీఎఫ్ జిల్లాకార్యదర్శి వీరబాబు, టీఎన్‌జీవో నగర అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, శ్రీధర్, వల్లోజి శ్రీనివాసరావు, సీడీపీవో ఉషారాణి, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి, రూరల్ యూనిట్‌అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి గురుమూర్తి, జయపాల్ పాల్గొన్నారు.

## 25వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడిగా భాషా

**ఖమ్మం మామిళ్లగూడెం, జనవరి3:** 25వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడిగా షేక్ భాషా ఎన్నికయ్యారు. బుధవారం పార్టీ సీనియర్ నాయకులు కొనకంచి శ్రీనివాసరావు, కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పెంట్యాల వెంకటనర్సయ్య, గౌరవాధ్యక్షునిగా మంకెన శ్రీనివాసరావు, ఎన్నికయ్యారు. వీరితో పాటు 9వ డివిజన్ కార్యదర్శిగా వాకదాని కోటేశ్వరరావు, కార్యదర్శిగా తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, 10వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా పొన్నం లక్ష్మయ్య, రాచమల్ల అప్పారావు తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికయిన సభ్యులకు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు నియామకపు పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, రాయపూడి జైకర్, షేక్‌జాన్‌బి, ఎడ్లపల్లి రమేష్, కన్నెటి వెంకట్రమణ, వడ్డెబోయిన నర్సింహారావు, ఐతరాజు చంద్రం, దిరిశాల శ్రీనివాసరావు, ఊదారపు కృష్ణమూర్తి ,గోపి రామారావు, కొనకంచి రవి, దండా శ్రీహరి, జట్ల శ్రీను, కొమ్మినేని బసవయ్య పాల్గొన్నారు.



నియామకపు పత్రాలను అందజేస్తున్న కన్వీనర్ కూరపాటి వెంకటేశ్వర్లు

### సంక్షిప్తం

**యువతిని వేధించిన విద్యార్థులకు కౌన్సెలింగ్**

**ఖమ్మం క్రైం, జనవరి 3:** యువతిని వేధించిన సంఘటనలో ఇద్దరు యువకులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో షీటీం ఇన్‌చార్జ్ సీఐ అంజలి బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థినిని ఇద్దరు యువకులు వేధిస్తుండటంతో ఆమె షీటీంకు ఫిర్యాదు చేసింది.. బాధితురాలి ఫిర్యాదు మేరకు షీటీం సిబ్బంది నిఘావేసి ఆ ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారు మైనర్లు కావటంతో వారి తల్లి దండ్రుల సమక్షంలో సీఐ కౌన్సెలింగ్ నిర్వహించారు.

**దిరిశాల కనకమ్మ మృతికి నామ సంతాపం**

**ఖమ్మ మామిళ్లగూడెం, జనవరి3:** తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి దిరిశాల వెంకట్రామయ్య మాతృమూర్తి కనకమ్మ మృతికి టీడీపీ జా తీయ పోలిట్‌బ్యూరో సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. హైదరాబాద్ నుంచి ఫోన్లో కనకమ్మ కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడి సానుభూతిని వ్యక్తం చేశారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య, కనకమేడల సత్యనారాయణ, తోటకూరి శివయ్య, మందపాటి వెంకటేశ్వరరావు, చిత్తారు సింహాద్రియాదవ్, చీకటి రాంబాబు తదితరులు కనకమ్మకు నివాళులర్పించారు.

**విద్యార్థులకు ప్రతిభ పరీక్ష**

**ఖమ్మం మయూరిసెంటర్, జనవరి3:** హైదరాబాద్ జకాత్ చారిటబుల్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్‌లో చేరేందుకు మైనార్టీ 10వ తరగతి (బాలుర) విద్యార్థులకు అర్హత పరీక్షలు నిర్వహించనున్నట్టు హైదరాబాద్ జకాత్ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ఇన్‌చార్జ్ అబ్దుల్ మాలిక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలతో హాస్టల్ వసతులతో కూడిన ఇంటర్ నిట్, ఐఐటీ, ఐఈఈ మెయిన్స్, ఎంసీఈటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామని అన్నారు. ఈ నెల ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి ఈ నెల 28న ఖమ్మం, కొత్తగూడెంలో, ఫిబ్రవరి 4న సత్తుపల్లి అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. 10వ తరగతి చదువుతున్న మైనార్టీ బాలురు తమ వివరాలు ఈ నెల 22లోపు నమోదు చేసుకోవాలని, వివరాలకు 9866556876 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

**యువకుడిపై మహిళ ఫిర్యాదు**

**ఖమ్మం క్రైం, జనవరి3:** ఒక యువకుడు తనపై దాడి చేయడంతో చేయి విరిగిందని పొదిలి రమణమ్మ త్రీటౌన్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. చిక్కుడు సాయి తన కిరాణ దుకాణం వద్దకు వచ్చి ఘర్షణకు దిగి నెట్టడంతో కిందపడ్డాడని, దీంతో చేయి విరిగిందని బాధితురాలు తెలిపారు. ఈ మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

365 రోజులు, 24 గంటలు మా సిబ్బంది మీకు అందుబాటులో... ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
M. RAMESH Dy Manager (ADVT), Kmm 99854 01672
T.Ramesh Babu 99854 11337
P.Achyuta Rao 99854 06151

# ఖమ్మం



## లాటరీ ద్వారా ఎస్సీ లబ్ధిదారుల ఎంపిక

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 3:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నగరంలోని దళితులకు 2017-18 సంవత్సరానికి ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలకు సంబంధించి లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. బుధవారం మేయర్ పాపాలాల్, కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా ఆధ్వర్యంలో డివిజన్ల వారీగా లాటరీ విధానం ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేశారు.

## సంక్షిప్తం

### పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

**కామేపల్లి, జనవరి3:** రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలను పోత్సహించేలా ఉన్న తిరుపతిరావు కమిటీ సిఫారసులను వ్యతిరేకిస్తూ మండలంలోని జాస్తిపల్లి గ్రామంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం తిరుపతిరావు కమిటీసభ్యుల దిష్టిబొమ్మను చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ మండల నాయకుడు బత్తుల అశోక్ మాట్లాడారు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు అధికంగా ఫీజులు వసూలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా నరేందర్, బత్తుల హరీష్, రాజ్‌కుమార్, వంశీ, క్రాంతికుమార్, సాయికుమార్ పాల్గొన్నారు.

### 'పిల్లలకు సకాలంలో టీకాలు అందించాలి'

**కామేపల్లి, జనవరి3:** ప్రతీ పిల్లవాడికి సకాలంలో టీకాలు అందించాలని డీఐవో అలివేలు సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం ఆమె సందర్శించి పిల్లలకు అందిస్తున్న టీకాల వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ప్రతీ పిల్లవాడిపై అవగాహన ఉండి సకాలంలో టీకాలు అందించాలన్నారు. ప్రభుత్వం వైద్యశాలలను ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. జనవరి 28న జరిగే పల్స్‌పోలియో విజయవంతానికి సిబ్బంది సిద్ధం కావాలన్నారు. ప్రతీ ఏఎన్ఎం రికార్డులలో వివరాలను పొందపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జితేందర్, సీతల్‌చంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 'అక్రమ అరెస్టులను మానుకోవాలి'

**కామేపల్లి, జనవరి3:** రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రభుత్వం మానుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పగిడిపల్లి ప్రభాకర్‌మాదిగ అన్నారు. మండలంలోని కొత్తలింగాల గ్రామంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేయాలన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్‌మాదిగ, నాయకులు పగిడిపల్లి సతీష్‌మాదిగ, మోహన్‌రావు మాదిగ పాల్గొన్నారు.

### టీమాస్ ఆధ్వర్యంలో బీజేపీ దిష్టిబొమ్మల దహనం

**ఖమ్మం అర్బన్, జనవరి3:** మహారాష్ట్రలో దళితుల మధ్య బీజేపీ చిచ్చు పెట్టిందని ఆరోపిస్తూ టీ మాస్ ఆధ్వర్యంలో బుధవారం వేర్వేరు ఆందోళనలు నిర్వహించారు. నగరంలోని త్రీటౌన్, టుటౌన్ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనల్లో బీజేపీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా టీ మాస్ జిల్లా కన్వీనర్ యర్రా శ్రీకాంత్ మాట్లాడారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ కోరేగావ్‌లో దళితుల మధ్య చిచ్చు రగిల్చిందన్నారు. కార్యక్రమంలో టుటౌన్ సీపీఎం కార్యదర్శి వై. విక్రమ్, నాయకులు నాగసులోచన పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి రేవంత్ క్షీరాభిషేకం చేయాలి

- రైతుల చేతిలో పరాభవం తప్పదు
- టీఆర్ఎస్ రైతుసంఘం నేతలు



మాట్లాడుతున్న టీఆర్ఎస్ రైతు సంఘం నేతలు నల్లమల, సుధాకర్

**ఖమ్మంటౌన్, జనవరి3:** రాష్ట్రంలో వ్యవసాయానికి 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఆ మాట నిలబెట్టుకున్నారని, అసెంబ్లీలో ప్రకటించిన విధంగా ప్రస్తుత కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయాలని టీఆర్ఎస్ రైతుసంఘం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం జిల్లా టీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లమల వెంకటేశ్వరరావు, మందడపు సుధాకర్, బీరెడ్డి నాగచంద్రారెడ్డి మాట్లాడారు. మూడేళ్లలో రైతులకు 24గంటలు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటిస్తే అప్పుడు టీడీపీలో ఉన్న రేవంత్‌రెడ్డి 24గంటలు విద్యుత్‌ను సరఫరా చేస్తే సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని తెలిపారు. సీఎం కేసీఆర్‌ను పలురాష్ట్రాల నేతలు పార్టీలకు అతీతంగా ప్రశంసిస్తుంటే రేవంత్‌రెడ్డి మాత్రం విమర్శించడం సిగ్గు చేటన్నారు. రైతుల చేతిలో రేవంత్‌రెడ్డికి పరాభవం తప్పదని హెచ్చరించారు. ఇటీవలకాంగ్రెస్‌లో చేరిన రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల గురించి మాట్లాడడం విడ్డూరమన్నారు. ఈ సమావేశంలో నాయకులు మామిల్లపల్లి రాంబాబు, నూకల నరేష్‌రెడ్డి, మందడపు తిరుమలరావు, గాదె అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



పతకాలు సాధించిన వెటరన్ క్రీడాకారులు

**ఖమ్మంస్పోర్ట్స్, జనవరి 3:** డిసెంబరు 29, 30 తేదీల్లో బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా క్రీడాకారులు ప్రతిభచూపారు. 55ఏళ్ల పైబడినవారి విభాగంలో నున్నా రాధాకృష్ణ షాట్‌పుట్, జావెలిన్‌త్రో, డిస్కస్‌త్రోలో స్వర్ణపతకాలు, 80ఏళ్ల పైబడిన వారి విభాగంలో ఎం.సత్యనారాయణ 5కి.మీ. వాకింగ్, జావెలిన్, డిస్కస్‌త్రోలో స్వర్ణపతకాలు 50 ఆపై వయస్సు కలవారిలో ఎం.నాగభూషణం జావెలిన్‌త్రోలో స్వర్ణం, 200 మీటర్ల పరుగు పోటీలో రజతపతకం, 70ఏళ్లపైబడిన వారి విభాగంలో బీవీ నాగభూషణం 100, 200, 400 మీటర్ల పరుగుపోటీలో మూడు స్వర్ణపతకాలు, 70ఏళ్ల పైబడినవారి విభాగంలో ఎం.దుర్గ 5 కి.మీ. వాకింగ్‌లో స్వర్ణం, లాంగ్‌జంప్‌లో రజతం, 200 మీటర్ల పరుగుపోటీలో రజతపతకం, 60ఏళ్లపై బడినవారిలో ఎన్.వెంకటేశ్వరరావు షాట్‌పుట్‌లో రజతం, డిస్కస్‌త్రోలో కాంస్యపతకం, 35ఏళ్ల పైబడినవారి విభాగంలో బి.ప్రసాద్ 400 మీటర్ల పరుగుపోటీలో స్వర్ణపతకం, 200మీటర్ల పరుగుపోటీలో రజతపతకం, 40 ఏళ్ల పైబడిన వారి విభాగంలో బి.సేన 100 మీటర్ల పరుగుపోటీలో స్వర్ణం 4X 100 రిలేలో స్వర్ణపతకం సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు ఫిబ్రవరి 21 నుంచి 26వరకు బెంగళూరులో జరిగే జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి నున్నా రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులను బుధవారం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అభినందన సభలో రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ లైఫ్ టైం అధ్యక్షుడు ఎం.సాంబయ్య, ముఖ్యఅతిథిగా పాల్గొని వారిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, అథ్లెటిక్స్ కోచ్ గౌస్‌లు పాల్గొన్నారు.

## 'బ్రాడ్‌బ్యాండ్ విస్తరణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు'

**ఖమ్మంటౌన్, జనవరి3:** దేశంలో బ్రాడ్‌బ్యాండ్ విస్తరణకు కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం ఈమేరకు ఏమైనా ప్రతిపాదనలు పంపిందా..? అని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం పార్లమెంట్‌లో లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. అందుకు సంబంధిత మంత్రి సమాధానమిస్తూ బ్రాడ్‌బ్యాండ్‌విస్తరణ ప్రతిపాదన తమవద్దలేదని తెలిపారు. భారత్ టెల్ ప్రాజెక్టు ఫేజ్‌ను అమలు చేసేందుకు తెలంగాణలో పలుమోడళ్లను ఆమోదించారన్నారు.

## కరాటే బెల్ట్‌ల ప్రదానం

**ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 3:** ఇటీవల జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ చూపిన నరేష్ కరాటే స్కూల్ విద్యార్థులకు బుధవారం నగరంలోని శ్రీనివాసనగర్‌లో బెల్టులు ప్రదానం చేశారు. విద్యార్థులు మోనిక, క్లారిటారోజ్‌లకు బ్లాక్‌బెల్టులు, పాషా, లారెన్స్, సాయికిరణ్, నవీ పాషా, హేమంత్, ఉమలకు బ్రౌన్‌బెల్టులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్‌లు గోపతి సైదులు, నరేష్, కార్పొరేటర్ పాలడుగు పాపారావు పాల్గొన్నారు.

## 'ఖబరస్థాన్‌ను ఆక్రమించిన వారిపై చర్యలుతీసుకోవాలి'

**రఘునాథపాలెం, జనవరి3:** మండలంలోని చింతగుర్తి గ్రామంలో ముస్లింలకు సంబంధించిన ఖబరస్థాన్‌లో సమాధులు తొలగించి కంచె వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని టీమాస్ జిల్లాస్టీరింగ్ కమిటీ సభ్యుడు నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. బుధవారం చింతగుర్తిలో శ్మశానవాటిక స్థలాన్ని సందర్శించిన టీమాస్‌బృందం ఆక్రమణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. స్థలాన్ని కబ్జాచేసిన వారిపై కఠిన చర్యలుతీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ తమ్మిని నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు మాధవరావు, నాగయ్య, రహీంఖాన్, జానిమియా, మదార్‌సాహెబ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# సౌర విద్యుత్‌పై విస్తృత అవగాహన కల్పించాలి

- సోలార్ ఏజెన్సీ క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి తుమ్మల



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి

**ఖమ్మం సంక్షేమవిభాగం, జనవరి 3:** ఇంధన పొదుపులో భాగంగా సౌర విద్యుత్‌పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నగరంలోని సాయి సోలార్ ఏజెన్సీ ముద్రించిన 2018 క్యాలెండర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలు సౌర విద్యుత్‌ను వినియోగించేందుకు ప్రభుత్వం 50శాతం సబ్సిడీ అందజేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఐడీసీ చైర్మన్ బుడాన్‌బేగ్, ఎమ్మెల్యేలు జలగం వెంకట్రావు, పువ్వాడ అజయ్‌కుమార్, మదన్‌లాల్, ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయ, పల్లా రాజేశ్వరరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, మేయర్ డాక్టర్ పాపాలాల్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, సాయి సోలార్ ఏజెన్సీ చైర్మన్ మోరంపూడి ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

# బార్‌కు బెంచ్ సహకరిస్తుంది: జడ్జి లక్ష్మణ్

**ఖమ్మంలీగల్, జనవరి 3:** సమస్యల పరిష్కారానికి బార్‌కు బెంచ్ సహకరిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్ తెలిపారు. బుధవారం బార్ అసోసియేషన్ హాల్‌లో ఏర్పాటుచేసిన నూతన సంవత్సరం వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్‌కట్‌చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. జ్యుడిషియల్ అధికారిగా బార్‌అసోసియేషన్‌కు సహకరిస్తానని తెలిపారు. న్యాయవాదులు ఎంతోకాలంగా కోరుతున్న క్యాంటిన్ నిర్మాణానికి నిధులు విడుదల విషయంలో సహకరిస్తానని తెలిపారు. అలాగే బార్‌అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిమేరకు న్యాయవాద సొసైటీ ష్యూరిటీ బాండ్లను అనుమతిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెమ్మసాని పట్టాభి, న్యాయమూర్తులు ఎన్.ప్రేమలత, బి.జ్ఞానేశ్వరరావు, ఎం.వెంకటరమణ, వినోద్‌కుమార్, అపర్ణాదేవి, లలితకుమారి, గీతారాణి, రెహన, రుబీనాపాతిమా, సౌమ్యవార్మా, ఉషారాణి, బార్‌ఉపాధ్యక్షుడు సుధీర్‌సింగ్, కార్యదర్శి జానిమియా, గద్దల దిలీప్, కొల్లిసత్యనారాయణ, గోగులు బ్రహ్మయ్య, బిచ్చాల తిరుమలరావు, కర్లపూడి శ్రీనివాసరావు, కొండపల్లి జగన్మోహన్‌రావు, హనుమంతరావు పాల్గొన్నారు.



నూతన సంవత్సర కేక్‌కట్ చేస్తున్న జిల్లా జడ్జి లక్ష్మణ్

# వెలుగుమట్ల ఫారెస్ట్‌ను సందర్శించిన విద్యార్థులు

**రఘునాథపాలెం, జనవరి3:** హైదరాబాద్ దూలపల్లికి ఫారెస్ట్ అకాడమీకి చెందిన 40 మంది విద్యార్థులు బుధవారం నగరంలో వెలుగుమట్ల ఫారెస్ట్‌ను సందర్శించారు. వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్‌లో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించేందుకు సందర్శనకు వారు వచ్చినట్లు జిల్లా అటవీశాఖ అధికారి డాక్టర్ సునీల్ ఎస్ హీరామత్ తెలిపారు. విద్యార్థులు తమ శిక్షణ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ఆయా జిల్లాల్లో గల అడవులను అందులో జరుగుతున్న అభివృద్ధి పనులను తెలుసుకుంటారన్నారు.

## కరెంట్‌షాక్‌తో యువకుడి మృతి

**ఖమ్మంరూరల్ జనవరి 3:** కరెంట్‌షాక్‌తో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని ముత్తగూడెంలో బుధవారం జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బిక్షం, పుల్లమ్మకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు గుడిపాటి సాత్విక్ అలియాస్ సాంబయ్య (26) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఓ ఇంటిలో కరెంట్ పనిచేస్తుండగా ప్రమాదవ శాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతిచెందాడు. తండ్రిబిక్షం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు.

# సాగర్ నీటిప్రవాహం లెక్కింపు

**కూసుమంచి, జనవరి 3:** నాగార్జునసాగర్ ఎడమకాల్వలో ప్రవహిస్తున్న నీటి పరిమాణాన్ని కేంద్ర జలసంఘం అధికారుల బృందం మంగళవారం లెక్కించింది. పాలేరు జలాశయం ఇన్‌ఫాల్ రెగ్యులేటర్ల వద్ద జలాశయంలోకి ఎంత నీరు వస్తున్నది, అవుట్‌ఫాల్ రెగ్యులేటర్‌ల వద్ద ఎంతనీరు దిగువకు విడుదల చేస్తున్నది అధికారులు లెక్కించారు. నీటిలో హైడ్రోబోర్డు పరికరాన్ని దించి ఈలెక్కింపు చేపట్టారు. రెండో విడతలో అయిదురోజులకు 1. 2 టీఎంసీల నీరు వినియోగించినట్లు అధికారులు లెక్కతేల్చారు. నీటిప్రవాహ లెక్కింపు వివరాలు ఎన్ఎస్‌పీ వెబ్‌లో నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర జలసంఘం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనాధుడు, కృష్ణానది యాజమాన్యబోర్డు డీఈ బాబ్జి, ఏఈ సుకుమార్ బృందంలో ఉండగా, ఎన్నెస్పీ ఈఈ వెంకటేశ్వర్లు, డిఈ అక్బర్‌బాషా, ఏఈఈ నరేందర్ ఉన్నారు.


హైడ్రోబోట్‌తో నీటిప్రవాహాన్ని లెక్కిస్తున్న దృశ్యం


నీటి విడుదలను పరిశీలిస్తున్న అధికారులు

## ఎంపీటీసీ ఉపఎన్నిక నామినేషన్లన్నీ సక్రమమే

### పూర్తయిన స్క్రూటినీ ప్రక్రియ

**కూసుమంచి, జనవరి 3:** మండలంలోని జక్కేపల్లి ఎంపీటీసీ ఉపఎన్నికకు సంబంధించి దాఖలైన నామినేషన్ల స్క్రూటినీ మంగళవారం పూర్తయింది. ఈమేరకు దాఖలయిన తొమ్మిది సెట్ల నామినేషన్లను పరిశీలించిన అధికారులు అన్నీ సక్రమంగానే ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దేవరాజు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి బోడా ఉపేంద్రమ్మ నామినేషన్ దరఖాస్తులో భర్త పేరు, తండ్రి పేరు నమోదులో తప్పులున్నాయని, టీఆర్ఎస్ అభ్యర్థి వీరబద్రమ్మ, నాయకులు వీరవెల్లి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ రవికుమార్, జూకూరి గోపాలరావు, సుధాకర్‌రెడ్డి, ఆసిఫ్‌పాష, జీవన్‌రెడ్డి తదితరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల అధికారులు ఎలక్షన్‌సైట్‌ను, స్థానిక వీఆర్‌వోను విచారించి సాంకేతిక లోపాలుగా గుర్తించి నామినేషన్ చెల్లుబాటు అవుతున్నట్లు అధికారులు తేల్చారు. ఉపసంహారణకు ఆరోతేదీ వరకు గడువు ఉండ గా ఉపసంహారణ అనంతరం ఎవరు బరిలో ఉన్నది తెలుతుంది. నామినేషన్ల పరిశీలనలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు విద్యాచందన, కృష్ణ తదితరులు ఉన్నారు.


నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

## మంద కృష్ణమాదిగ అరెస్టుకు
# నిరసనగా మౌనదీక్ష


మౌనదీక్షచేస్తున్న ఎంఆర్పీఎస్ నాయకులు

**నేలకొండపల్లి, జనవరి3:** ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అరెస్టుకు నిరసనగా బుధవారం నేలకొండపల్లి పీఎస్సార్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు మౌనదీక్షకు దిగారు. శిబిరంలో ఎంఆర్పీఎస్ జాతీయ నాయకుడు వంగూరి ఆనందరావు మాదిగ మాట్లాడారు. వర్గీకరణకు అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలంటూ మందకృష్ణ మాదిగ దీక్ష చేపడితే పోలీసులు ఆయనను అక్రమంగా అరెస్టు చేసారని విమర్శించారు. అరెస్టులతో ఉద్యమాన్ని అణచలేరని, వర్గీకరణ సాధించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పగిడికత్తుల వీదయ్య మాదిగ, వీరి మధు, రామకృష్ణ, వంగూరి దాసు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ పాలేరు ఇన్‌చార్జి బొడ్డు బొందయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు నున్నా రవి, పగిడికత్తుల నాగేశ్వరరావు, పొట్టపింజర నాగులు తదితరులు దీక్షకు సంఘీభావం తెలిపారు.

ఖమ్మం రూరల్ మండలంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ కందులబాబు ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు.

## వివిధ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ


టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

**నేలకొండపల్లి, జనవరి3:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలండర్‌లను బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో పురుషోత్తం, ఎంఈఓ పురుషోత్తమరావు, ఎంపీపీలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ప్రభాకర్‌రావు, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చావా వేణు, తొర్తి గురవయ్య, జిల్లా కార్యదర్శి అరవిందకుమార్, మండల కోశాధికారి విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**టీపీటీఎఫ్, తెలుగునాడు క్యాలెండర్ల ఆవిష్కరణ**

టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీలను, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీలను ఎంపీడీవో పురుషోత్తం బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పురుషోత్తమరావు, టీపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరామమూర్తి, వెంగళరావు, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం రూరల్‌లో..**

మండలంలోని జలగంనగర్‌వద్దగల మండలవనరుల కేంద్రంలో బుధవారం టీపీటీఎఫ్ క్యాలండర్‌ను ఎంఈవో శేషగిరిరావు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు నాగిరెడ్డి, మండల అధ్యక్ష, ఆర్యదర్శులు పండయ్య, మహేష్, వీరబాబు, ఉషా రాణి, జగదీష్ నాగలక్ష్మి పాల్గొన్నారు

## స్థానిక సంస్థలను నిర్వీర్యంచేస్తున్న పాలకులు

**ఖమ్మంరూరల్ జనవరి 3:** సంక్షేమం, సామాజిక న్యాయం, సమగ్రాబివృద్ధికి టీమాస్ ఆధ్వర్యంలో మండలంలోని గుదిమళ్ల, మంగలగూడెం, కొత్తూరు, పొలిశెట్టిగూడెం, మద్దివారిగూడెం గ్రామాలలో టీమాస్ ఆధ్వర్యంలో సర్వేనిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాలలో పలు సమస్యలను ప్రజలు టీమాస్ దృష్టికితెచ్చారు. దళితవాడల్లో సీసీరోడ్లు, స్మశానవాటికలు, మంచినీటి సౌకర్యం తదితర సమస్యలను తెలిపారు. టీమాస్ నాయకులు నండ్ర ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్..కృష్ణ, బి.వెంకయ్య, సంగయ్య, జానకి, రమాదేవి, రామయ్య, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## సేవలతోనే గుర్తింపు

**తిరుమలాయపాలెం, జనవరి 3:** ప్రభుత్వ ఉద్యోగులకు సేవల ద్వారానే గుర్తింపు వస్తుందని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. బుధవారం మండలంలోని కాకరవాయి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి బదిలీపై వెళ్లిన మోతుకూరి మధు సన్మాన కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు అనుమతిదేవి, భాస్కర్, అనంతరాములు, దేవేందర్, లింగారెడ్డి పాల్గొన్నరు.

## టీఎస్ సీపీఎస్ ఈయూ నూతన కార్యవర్గం

**తిరుమలాయపాలెం, జనవరి 3:** టీఎస్ సీపీ ఎస్ఈయూ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు.. మండల ప్రధాన కార్యదర్శిగా పాపాయి గూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కన్నె సంపత్‌కుమార్, బీరోలు పంచాయతి కార్యదర్శిగా పనిచేస్తున్న వెంకట రమణను మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకున్నట్టు టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లాఅధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిటశాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయా లని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం రద్దుచేయాలని కోరుతూ ఈనెల7న గజ్వేల్‌లో తలపెట్టిన ఆయుత దర్మదీక్షను జయప్రదం చేయాలన్నారు.


సంపత్‌కుమార్


వెంకటరమణ

## సావిత్రీబాయి పూలే
# ఆశయాలను సాధించాలి

### ఘనంగా నివాళులర్పించిన నేతలు, ఉపాధ్యాయులు

**నేలకొండపల్లి/ ఖమ్మం రూరల్/ తిరుమలాయపాలెం, జనవరి3:** సావిత్రీబాయి పూలే ఆశయసాధన కోసం మహిళలు సంఘటితంగా కృషి చేయాలని మహిళా సంఘం జిల్లా నాయకురాలు సిరికొండ ఉమామహేశ్వరి పిలుపునిచ్చారు. బుధవారం నేలకొండపల్లి వసుంధరా ఒకేషనల్ కళాశాలలో పచ్చా దుర్గ అధ్యక్షతన జరిగిన సావిత్రీబాయి పూలే 187వ వర్ధంతి సభలో ఉమామహేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఉపాధ్యాయురాలిగా పనిచేసిన పూలే అంకితభావాన్ని, ఆశయాలను ఉపాధ్యాయలోకం ముందుకు తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో బెల్లం లక్ష్మి, కూచిపూడి శ్రీదేవి, వల్లంచెట్ల ఝాన్సీ, విజయ, ఈగా అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ మండలం గుదిమళ్ల, మంగలగూడెం, కొత్తూరు, మద్దులపల్లి, తదితర గ్రామాల్లో టీమాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు నండ్రప్రసాద్ పి.సంగయ్య, ఎన్.కృష్ణ, బి.వెంకయ్య, దృవకుమార్, బాలరాజు, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, రామయ్య పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీమాస్ జిల్లా నాయకుడు నర్సింహారావు మాట్లాడుతు దళితజాతి మహిళల అభివృద్ధికి సావి త్రిబాయి పూలే ఎంతో కృషిచేశారన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగాలి

**విద్యార్థులతో ఖమ్మం రూరల్ ఏసీపీ నరేష్‌రెడ్డి**

**కూసుమంచి, జనవరి 3:** విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఖమ్మంరూరల్ ఏసీపీ పింగళి నరేష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో నేస్తం సేవా సొసైటీ ఏర్పాటు చేసిన చేతిపంపును ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. ఉన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి ప్రస్తుతం డీజీపీగా పనిచేస్తున్న మహేందర్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రతివిద్యార్థి రాణించాలని తెలిపారు. బలమైన సంకల్పాన్ని నిశ్చయించుకుని విజయం సాధించాలని ఆకాంక్షించారు. యువత సమాజసేవను అలవర్చుకోవాలని హితవుపలికారు. తమకున్న దానిలో ఎంతోకొంత అందించాలన్నారు. జన్మనిచ్చిన గ్రామాన్ని, చదువుకున్న పాఠశాలను చదువుచెప్పిన గురువులను మరువవద్దని తెలిపారు. గదిలో నిల్చొని పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు ఇక్కడే ఉంటామని, చదువు నేర్చుకున్న వారు మాత్రం ఎంతో ఎత్తుకు ఎదుగుతామని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పిట్టల లక్ష్మినారాయణ, ఎస్సై రఘు, టీఆర్ఎస్ నాయకులు వీరవెల్లి నాగేశ్వరరావు, మాదాసు ఉపేందర్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్ హకీం నేస్తం సేవ సొసైటీ అధ్యక్షుడు నాగార్జున, శివ, సతీష్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.


హైస్కూలు ఆవరణలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఏసీపీ